


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 28, నవంబర్ 2023 | 16 పేజీలు


# దేశ అభివృద్ధే బీజేపీ మొదటి ప్రాధాన్యత




బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను పెంచుతుంది

సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొన్న ప్రధాన మంత్రి

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటే

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) డబుల్ ఇంజిన్ సర్కార్ తెలంగాణను ప్రగతిపథంపై వేగంగా దూసుకెళ్ళేలా చేస్తుందని భారతదేశం ప్రధానమంత్రి నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికి శుభాభినందనలు .. అంటూ మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. శాతవాహన, కాకతీయులు, మౌర్యుల కర్మభూమి అయిన కరీంనగర్ గడ్డకు నమస్కారాలు అంటూ కరీంనగర్ చరిత్రను గుర్తు చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా కరీంనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొన్నారు.

2 లో..



## బిజెపికి ఓటు వేస్తే.. బీసీ అభ్యర్థి సిఎం అవుతాడు



హుజురాబాద్ ప్రజలు ఉప ఎన్నికలో ట్రైలర్ చూపారు

ఈటలను గెలిపించండి.. భవిష్యత్తు ఉంటుంది..

జమ్మికుంట సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

2లో...

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగబోయే శాసన సభ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవని.

## తెలంగాణలో అవినీతి పాలన కొనసాగుతుంది

ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు

బిజెపి పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది

బిజెపి పాలించే రాష్ట్రాల్లో విద్యా, వైద్యం ఎంతో అభివృద్ధి

తెలంగాణ బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

2 లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణలో 10 సంవత్సరాలు అవినీతి పాలన జరిగిందని అందుకే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం శాసనసభ ఎన్నికల్లో భాగంగా బిజెపి జగిత్యాల అభ్యర్థి భోగ శ్రావణికి మద్ధతుగా బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా జగిత్యాలలో రోడ్‌షో నిర్వహించి అంగడి బజార్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.



## కాంగ్రెస్‌కు ఓటు వేసి.. కర్ణాటక ప్రజలు చెంపలేసుకుంటున్నారు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు వ్యక్తుల మధ్య కాదని మూడు రాజకీయ పార్టీల మధ్య పోరని, కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలు చంపలేసుకుంటున్నారని, తెలంగాణ రైతుల సంక్షేమాన్ని ఓర్వలేని కాంగ్రెస్, బిజెపి పార్టీలు రైతుబంధు రైతులకు ఈరోజు ఇవ్వకుండా ఫిర్యాదులు చేసి నిలిపివేసారని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రతిపక్ష పార్టీలపై నిప్పులు చెరిగారు.

- రైతుబంధు ఆపింది.. కాంగ్రెస్, బిజెపి పార్టీలే

- హుజురాబాద్ రోడ్‌షోలో నిప్పులు చెరిగిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్



8లో...





# దేశ అభివృద్ధే బీజేపీ మొదటి ప్రాధాన్యత

మొదటి పేజి తురువాయి..

హుజూర్‌బాద్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఫాంహౌస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్)కు ట్రైలర్ చూపంచిన గడ్డ కరీంనగర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ఖేల్ ఖతం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణకు చేకూరిన ప్రయోజనాలను ఆయన ప్రజలకు వివరించారు. యావత్ తెలంగాణ .. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా .. నేను ఎక్కడకు పోయినా తెలంగాణ అంతా ఒక్కటే మాట చెప్తోందని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వంలో తొలి సీఎం బీసీ వర్గం నుంచే ఉంటారని బీజేపీ హామీ ఇస్తుందన్నారు. రాబోయే 5 సంవత్సరాలు తెలంగాణ ప్రగతి కోసం చాలా ముఖ్యమైవని, ఎందుకంటే తెలంగాణ ప్రస్తుత వయస్సు 10 సంవత్సరాలు అని చెప్పారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం చాలా అవసరమన్నారు. దేశ అభివృద్ధిలో బీజేపీ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఎవరైనా దేశం కోసం ఓటు వేసామంటే, అది బీజేపీకే అని అర్ధమవుతుందన్నారు. తెలంగాణలో పరివర్తన కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో మార్పు నిశ్చయమని, ప్రజలు బీఆర్ఎస్‌ను పరుగెత్తించి, కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేసేందుకు ఎలాంటి అవకాశం వదిలిపెట్టరని ఆరోపించారు. అవినీతి, కుటుంబ రాజకీయాలు అంటేనే కాంగ్రెస్, బీఆర్ఎస్ గుర్తొస్తాయన్నారు. కాంగ్రెస్ సభ్యులకు గ్యారెంటీ లేదు, వాళ్ళు ఎప్పుడైనా బీఆర్ఎస్‌లో చేరుతారని, అందుకే ఎవరూ కాంగ్రెస్‌కు ఓటు వేయరని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే మళ్ళీ కేసీఆర్‌ను గద్దె ఎక్కించడమేనని, అందుకే పొరబాటున కూడా కాంగ్రెస్‌ను ఓటు వేయవద్దన్నారు. మార్పునకు ఒకటే ముందు, కమలం బటన్ నొక్కి బీజేపీని గెలిపించాలని కోరారు. కుటుంబవాదంతో ప్రతిభకు ఎంతటి అన్యాయం జరుగుతుందో కరీంనగర్ గడ్డను చూస్తే తెలుస్తుందన్నారు. ఈ గడ్డ పీ.వీ.నరసింహారావు లాంటి మంచి వ్యక్తిని అందించిందని, కానీ అతడిని కాంగ్రెస్ తీవ్రంగా అవమానించిందన్నారు. బీజేపీ మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టతను పెంచుతుందన్నారు. కుటుంబ వాద పార్టీలు చట్టాన్ని దుర్వినియోగం చేస్తాయని, కాంగ్రెస్ ఉన్నప్పుడు బాంబు పేలుళ్లు జరిగాయని, కాంగ్రెస్ ఉన్న రాష్ట్రాల్లో పీఎఫ్ఐ వంటి దేశ వ్యతిరేక శక్తులను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో కరీంనగర్‌లో నక్సల్స్ హింస చెలరేగిందన్నారు. బీజేపీ ఉగ్రవాదం, వామపక్ష తీవ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుందన్న విషయం తెలంగాణ ప్రజలందరికి తెలుసన్నారు. బీఆర్ఎస్ చట్టాన్ని ఎలా దుర్వినియోగం చేస్తుందో ప్రజలు గమనించాలన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం మోడీ సర్కారు నిధులు ఇచ్చిందని, కానీ కేసీఆర్ సర్కారు అడ్డుకుందని కేసీఆర్ కరీంనగర్‌ను లండన్ చేస్తానని తప్పుడు వాగ్దానం చేశారని, కానీ బీజేపీతోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కేసీఆర్ సాగునీటి పేరుతో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతి గురించి తెలంగాణ ప్రజలకే కాదు, యావత్ దేశ ప్రజలకు తెలుసునని తెలిపారు. కేసీఆర్ సర్కారు చిన్న, సన్నకారు రైతుల ఉసురు పోసుకుందని కానీ కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి సాయం చేసిందన్నారు. ఫిలిగ్రీ కళను కరీంనగర్ ప్రసిద్ధి చెందిందని, మన్ కీ బాత్‌లో కూడా ప్రస్తావించానని తెలిపారు. స్వర్ణకారులు, కళాకారుల కోసం పీఎం విశ్వకర్మ యోజన ప్రవేశపెట్టామని, దీంతో కరీంనగర్ ఫిలిగ్రీ కళాకారులకు ఆధునిక ట్రైనింగ్ కోసం లక్షల రూపాయలు రుణం లభిస్తుందన్నారు. కరీంనగర్‌ను సిల్వర్ సిటీగా తీర్చిదిద్దేందుకు బీజేపీ కృషి చేస్తుందన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ సర్కారు కాదు, కాంగ్రెస్ సర్కారు కాదు, గడిచిన పదేండ్ల పాలనలో గ్యారెంటీలను పూర్తి చేసే బీజేపీ సర్కారు తెలంగాణకు కావాలన్నారు. అందరికి ఉచిత రేషన్ ఇవ్వడం, ఉచిత వైద్యం అందించడం, చవక ధరకు మందులు అందించడం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. పేదల సంక్షేమం మోదీ ఇచ్చే గ్యారెంటీ ఒకవైపు ఫాంహౌజ్ సీఎం, మరోవైపు అని ఏది కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. కేసీఆర్ పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేదని, కానీ కేంద్ర ప్రభుత్వం పేదలకు లక్షల ఇండ్లు కట్టిస్తే వాటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందకుండా చేసిందని విమర్శించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తక్కువగా ఉన్నాయని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెట్రోల్, డీజిల్ రూపంలో ప్రజల నుండి డబ్బులు లూటీ చేస్తుందన్నారు. బీజేపీ సర్కారు ఇచ్చిన తొలిరోజే పెట్రోల్ బంకులో ప్రజలకు తేడా చూస్తారని తెలిపారు. సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యమన్నారు. తెలంగాణ నిర్మాణం కేసీఆర్ కోసమా లేక రాష్ట్ర అభివృద్ధి కోసమా అని ప్రశ్నించారు. కేసీఆర్ నీళ్ళు, నిధులు, నియామకాలు ఇచ్చారా .. కన్నీళ్లు, మోసాలు, నిరుద్యోగులను రాష్ట్రంలో పెంచారని ఆరోపించారు. తెలంగాణలో బీఆర్ఎస్ నావ మునిగిపోతుందని ఆ విషయం బీఆర్ఎస్‌కు కూడా అర్థమయ్యిందన్నారు. డిసెంబర్ 3న వాళ్ళ కరెంటు కట్ అవుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక లిక్కర్ స్కాం దర్యాప్తు వేగవంతమవుతుందన్నారు. పొరబాటున రాష్ట్రంలో కాంగ్రెస్ వస్తే వాళ్ళకు తెలంగాణ ఏటీఎం అవుతుందన్నారు. కాంగ్రెస్ వస్తే ప్రతి సంక్షేమ పథకంలో దోపిడి జరుగుతుందన్నారు. ఒక రోగాన్ని తగ్గించేందుకు మరొక రోగాన్ని తెచ్చుకోవద్దన్నారు. అభివృద్ధిలో వెనక్కు పడిన తెలంగాణను కాంగ్రెస్ మరింత భ్రష్టు పట్టిస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ మౌలిక వసతులు, ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధికి నాకు సపోర్టు చేస్తూ బీజేపీని గెలిపించండి అని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ బీజేపీ పార్టీ సూపర్ ఫాస్ట్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సకల జనుల విజయ సంకల్ప సభలో బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సిరిసిల్లా, చొప్పదండి, కరీంనగర్, మానకొండూర్, వేములవాడ, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**ఒక్క ఛాన్స్ ఇవ్వండి .. బండి సంజయ్‌కుమార్ ..** ప్రజల కోసం ఇన్నాళ్ళు పోరాడిన .. నాకు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇవ్వండి కరీంనగర్‌కు రక్షణ కవచంగా నిలుస్తా అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. కరీంనగర్ ఎస్ఎస్ఆర్ కళాశాల మైదానంలో జరిగిన సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొని మాట్లాడారు. స్మార్ట్ సిటీ నిధులు, గ్రామీణ సడక్ యోజన నిధులు, జాతీయ రహదారులిచ్చిందెవరు? ఈ దేశ అభివృద్ధికి నిధులిచ్చిందెవరో ప్రజలు గమనించాలన్నారు. డబ్బు సంపాదన ఉంటే బండి సంజయ్ 2 సార్లు జైలుకు వెళ్ళేవాడా అని వ్యాఖ్యనించారు. దయ చేసి కరీంనగర్‌లో పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులను బేరీజు వేయండన్నారు. ఎవరు భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఎవరి కష్టార్జితంతో కరీంనగర్‌లో ఇట్లాంటి వాతావరణం చేశారో ఆలోచించండి అని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అప్పులు తీరి సుస్థిర పాలనతో అభివృద్ధి చేయడం సాధ్యమన్నారు.

# బిజెపికి ఓటు వేస్తే.. బీసీ అభ్యర్థి సిఎం అవుతాడు

మొదటి పేజి తురువాయి..

ప్రతిష్టాత్మక ఎన్నికలని, బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వారి కుటుంబాలలోని వ్యక్తులు సిఎంలు, పిఎంలు అవుతారని, భారతీయ జనతా పార్టీకి ఓటు వేస్తే బిసి అభ్యర్థి ముఖ్యమంత్రి అవుతాడని, బిసి సమాజం బిజెపికి పట్టంకట్టాలని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల మైదానంలో జరిగిన సకలజనుల విజయసంకల్ప సభకు హోం మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఆశేశంగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి అమిత్‌షా మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే అమ్ముడుపోయే పార్టీఅని, అది తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి బి టీంల కాపాడుతుందని హోం మంత్రి అమిత్‌షా తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే.. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినట్లేనని, ఆ రెండు పార్టీలకు చెక్ పెట్టి బిజెపిని గెలిపించాలని అమిత్‌షా కోరారు. కేసిఆర్ ప్రభుత్వం కుటుంబపాలనకే పరిమితమైందని, రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతున్నదని అమిత్‌షా దుయ్యబట్టారు. రేపు రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని, కేసిఆర్ 10 సంవత్సరాల పాలనపై జరిగిన అవినీతిని విచారణ జరిపించి, బాధ్యులను చట్టపరంగా శిక్షిస్తామన్నారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి ప్రగతిపథంలో నడుస్తుందని, అమిత్‌షా అన్నారు. రేపు 2024లో జరగబోయే ఎన్నికలలో మరోసారి మోడిని ప్రధానిగా చేసుకుందామని అమిత్‌షా ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే, బిసిని సిఎంను చేస్తాం.. ఎస్సి వర్గీకరణ చేపడతాం.. పెట్రోల్, డిజీల్ ధరలపై వ్యాట్ తగ్గిస్తాం అంటూ అమిత్‌షా ప్రజలకు భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలకు ఇస్తున్న 4శాతం రిజర్వేషన్లను రద్దు చేసి, ఓబిసి, ఎస్సి, ఎస్టిలకు పంచుతామని అమిత్‌షా అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ బలమైన నాయకుడని, ఆయన గెలిపించవల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. రేపు జరగుతున్న ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తుకు జరుగుతున్న ఎన్నికలని, కేసిఆర్ సర్కార్ అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కేసిఆర్ భూకబ్జాల కారును గ్యారేజీకి పంపిస్తామని అమిత్‌షా తీవ్రంగా దుయ్యబట్టారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం.. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య చీకటి ఒప్పందం జరిగిందని, వారిలో ఎవరికి ఓటు వేసిన ప్రజలు మోసపోతారని, విచక్షణతో ఆలోచించి ఓటు వేయాలని అమిత్‌షా కోరారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ఫసల్ భీమా పథకాన్ని అమలు చేస్తామని, పసుపు బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతాంగానికి మద్దతు ధర 3100 రూపాయలు చెల్లించడం జరుగుతుందని అమిత్‌షా సభలో రైతాంగానికి భరోసా ఇచ్చారు. పంటల భీమా పథకాన్ని అమలు చేస్తామన్నారు. ప్రతి మహిళలకు 4గ్యాస్ సిలండర్ ఉచితంగా అందజేస్తామన్నారు. ప్రతి పేద కుటుంబానికి రాష్ట్రంలో సంవత్సరానికి 10లక్షల రూపాయల ఆర్థిక సహాకారం అందిస్తామన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ నియంతృత్వ పాలనకు ప్రజలు విసిగిపోయారని, ఆనాడు ఈటల రాజేందర్ కేసిఆర్‌ను నిలదీసినందుకే బయటకు పంపించారని అమిత్ షా గుర్తు చేసారు. కేసిఆర్ కుటుంబం అవినీతి అక్రమాల నుండి, చట్టం కళ్లు కప్పి తప్పించుకోలేదని, కేసిఆర్ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టి అభివృద్ధికి బాటలు వేయాలని, రానున్న 5సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలవాలని అమిత్‌షా ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, ఆయన సతీమణి ఈటల జమున, యూప్ టివి అధినేత పాడి ఉదయానందన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నేరేళ్ల మహేందర్‌గౌడ్‌లతో పాటు వేలాది మంది ప్రజలు హజరైయ్యారు.

# తెలంగాణలో అవినీతి పాలన కొనసాగుతుంది

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం శాసనసభ ఎన్నికల్లో భాగంగా బిజెపి జగిత్యాల అభ్యర్థి భోగ శ్రావణికి మద్దతుగా బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా జగిత్యాలలో రోడ్‌షో నిర్వహించి అంగడి బజార్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా మాట్లాడుతూ ఎందరో ప్రాణాలు త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని సాధించుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో 10 సంవత్సరాలు పరిపాలించాలన్నారు. ఈ పరిపాలనలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారిందని అంతేకాకుండా కాళేశ్వరం ప్రాజెక్టు సిఎం కెసిఆర్‌కు ఎటిఎంగా మారిందని కాళేశ్వరం నిర్మాణంలో లోపాలు ఉండడం చేత మూడు సంవత్సరాలకే కుంగిపోయిందని అన్నారు. అంతేకాకుండా ప్రతి పథకంలో కమీషన్ పొందడంతో పాటు పేపర్ లీకేజిలు ఉద్యోగాలు అంతేకాకుండా మాటలతోనే 10 సంవత్సరాలు కాలం గడిపి తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి లేకుండానే చేసిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు జూట పార్టీలని ఈ పార్టీలను ప్రజలు నమ్మొద్దని బిజెపి పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేస్తామని దేశంలో బిజెపి పరిపాలించే రాష్ట్రాల్లో మేం పెట్టిన మేనిఫెస్టో ప్రకారం అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణలో కూడా మా అధికారం వచ్చిన వెంటనే అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లు రూపొందించక ముందే రాష్ట్రంలో మహిళలకు ఈ శాసనసభలో ఎక్కువ స్థానాలు కల్పించడం జరిగిందని జగిత్యాలలో బిజెపి తరపున పోటీ చేస్తున్న భోగ శ్రావణి మద్దతు తెలిపి గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ ఎంపి, కోరుట్ల బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్, బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణరావు, బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అనిల్, మండల అధ్యక్షుడు తిరుపతి, బిజెపి నాయకులు కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి**

**జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో పకడ్బంధీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు ఈనెల 30న జరుగనున్న సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్‌లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్స్ రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూంకు ఈవిఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్దం చేయాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ద వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి పిర్యాదుపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ బూత్ స్థాయి అధికారులతో వెంటనే పూర్తి చేయాలని, రిజిస్ట్రర్‌లో ఏకనాలేదేమెంట్ తీసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, దివాకర్, రిటర్నింగ్ అధికారులు, నరసింహమూర్తి, రాజేశ్వర్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాం


**మాటలు కాదు చేతల్లో చూపెట్టాలి**
**మెడికల్ కాలేజి,జగిత్యాలను జిల్లాగా ఏర్పాటు చేశాం**
**ప్రతి గ్రామంలో పట్టణాల్లో రోడ్లు వేశాం**
**మరోసారి గెలిపించండి-ఇంకా అభివృద్ధి చేస్తా**
**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశామని మరోసారి గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణం మోతె రోడ్డులోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే,బీఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్‌కుమార్ సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పసుపు బోర్డు తెస్తానని ఎంపి ఎలక్షన్‌లలో అరవింద్ బాండ్ పేపర్ రాసిచ్చి మాట తప్పినట్లే నేడు జీవన్‌రెడ్డి బాండ్ పేపర్ విధానం కూడా ఉంటుందన్నారు.ఆరు గ్యారంటీలు అమలుచేస్తానని బాండ్ పేపర్ రాసిచ్చిన జీవన్‌రెడ్డి కాంగ్రెస్ గతంలో ఇచ్చిన హామీలన్ని ఉత్తవేనని దేవుని ముందు ఉంచి ఒప్పుకున్నట్లేనన్నారు.అసలు జీవన్‌రెడ్డి మాటలు ఎవరూ నమ్మడి లేదనే ఈ బాండ్ పేపర్ నాటకాన్ని మొదలు పెట్టాడన్నారు.జీవన్‌రెడ్డి రాసిచ్చిన బాండ్ పేపర్ విలువ ఎంతంటే ఆయన అల్లుడు ధర్మపురి అరవింద్ పసుపు బోర్డుపై రాసిచ్చిన బాండ్ పేపర్‌తో సమానమన్నారు.బాండ్ పేపర్‌లతో అంకుల్ (జీవన్‌రెడ్డి),అల్లుడు (అరవింద్) నాటకాలు ఆడుతున్నారన్నారు.40 ఏండ్ల రాజకీయ జీవితంలో జీవన్‌రెడ్డి జగిత్యాలకు చేసిందేమి లేకపోగా,ప్రతి పనికి అడ్డుపడుతూ అభివృద్ధి నిరోధకుడుగా మారాడన్నారు.అభివృద్ధికి అడ్డుపడటమే కాకుండా జీవన్‌రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడుతూ ఎలాగైనా గెలువాలని రోజురోజుకు దిగజారుతున్నారన్నారు.జీవన్‌రెడ్డి తన చవకబారు మాటలు,చేష్టల వల్ల తన స్థాయిని తానే తగ్గించుకుంటున్నారన్నారు.జగిత్యాలకు అన్ని నేనే తెచ్చాను రాజీవ్ రహదారి నేనే వేయించానని జీవన్‌రెడ్డి చెబుతున్నాడని,నాలుగు లైన్ల రాజీవ్ రహదారి జగిత్యాలకు కాకుండా రామగుండం ఎందుకు పోయిందో జీవన్‌రెడ్డి చెప్పాలన్నారు.జగిత్యాలలో మెడికల్ కళాశాల



స్థలం,యావర్‌రోడ్డు వెడల్పు,పాత బస్టాండ్ నుండి గొల్లపల్లి వైపు రోడ్డు వెడల్పు,అంతర్గత రోడ్లు,డ్రైనేజిల వంటి ప్రతి పనికి అడ్డుపడ్డాడని,అయినప్పటికీ వాటిని పూర్తి చేశామన్నారు.మున్సిపల్ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై శివారు గ్రామాల ప్రజల మెదల్లో విషం నింపి వారిని రెచ్చగొట్టాడని డ్రాఫ్ట్ ప్లాన్‌ను రద్దు చేశామని ప్రకటించామని,మాస్టర్ ప్లాన్‌ను జగిత్యాల మున్సిపల్ పరిధికే వర్తింపజేస్తామని క్లియర్‌గా చెప్పామని,కనీసం జగిత్యాల రెవెన్యూ పరిధి కూడా రద్దు కాపీలో పేర్కొనలేదని,అయినప్పటికీ జీవన్‌రెడ్డి అదే దుష్ప్రచారాన్ని చేస్తూ చిల్లర రాజకీయం చేస్తున్నాడన్నారు.దశాబ్దాలుగా జగిత్యాలలో జరుగని పనులు చేశాననే సంతృప్తి నాకు ఉందని,అసలు జీవన్‌రెడ్డి జగిత్యాలకు ఏం చేశాడో చెప్పాలని,కాంగ్రెస్ పాలనలో ఉన్న 2004 నుండి 2014 వరకు ఎన్ని ఉద్యోగాలిచ్చిండ్రో చెప్పాలన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన యువకులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన యూత్ నాయకులు కోల నవీన్,వంశీ,బిఆర్ఎస్ పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ పులిషెట్టి శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు పుదరి శ్రీనివాస్,యూత్ నాయకులు,బాలే శేఖర్,నవీన్,శేఖర్,కళ్యాణ్, సురేంధర్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పంచ సహస్ర దీపాలంకరణ

**దీపాలతో నిండిన బ్రహ్మ పుష్కరిణి**

**ధర్మపురి,ప్రభాతవార్త :**
కార్తీక పౌర్ణమి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో బ్రహ్మ పుష్కరిణి (కోనేరు)లో సోమవారం రాత్రి పంచ సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.సాయంత్రం వేళలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం పక్షాన కోనేరులో గల మంటపంపై స్వామివారి ఉత్సవ మూర్తులను ఆసీనులను చేశారు.అనంతరం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా దేవస్థానం అధికారులు పంచ సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని ప్రారంభించగా,అంతకుముందు కోనేరు మెట్లపై ఏర్పాటు చేసిన దీపాలను స్థానిక భక్తులు విద్యార్థులు వెలిగించడంతో కోనేరు అంతా దీపాల వెలుగుతో నిండిపోయింది.స్థానిక భక్తులు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కోనేరు వద్దకు వెళ్లి మంటపంపై ఉన్న స్వామివారిని దర్శించుకొని దీపాలంకరణ కార్యక్రమాన్ని తిలకించారు.కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కేటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి రాజేశంగౌడ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మంత్రి కెటిఆర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.మాజీ మంత్రి జగిత్యాల అసెంబ్లీ ఇంచార్జి జి.రాజేశంగౌడ్,మంత్రి కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, ఎన్నికలకు సంబంధించి పలు విషయాలపై చర్చించారు.

## పిఎంపి,ఆర్ఎంపి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్‌లో జగిత్యాల రూరల్ మండల ఆర్ఎంపి,పిఎంపిల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్.

## పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశా



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశానని మరోసారి గెలిపిస్తే ఇంకా ఎంతో అభివృద్ధి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 47వ వార్డు టిఆర్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్‌లో పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట వార్డు కౌన్సిలర్ పట్టణ,వార్డుల ప్రజాప్రతినిధులు,నాయకులు, మహిళలు,పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## వార్డులలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**
పట్టణంలోని 13వ వార్డులో వార్డు కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్ పట్టణంలోని 13, 14, 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎమెమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్న విశ్వనాథం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్కలపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండలం తక్కలపల్లి వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగన రోడ్డు ప్రమాదంలో మానాలకు చెందిన గొల్లపల్లె భాగ్యమ్మ (46) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మల్యాల ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల మేరకు.... భాగ్యమ్మ తనకు కుమారుడు ప్రశాంత్ తో కలిసి మోటార్ సైకిల్ పై ఆరవెల్లికి వెళ్ళి తిరిగి మానాలకు వస్తున్న క్రమంలో ఎదురుగా గడ్డి లోడుతో వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న భాగ్యమ్మ అక్కడికక్కడే మృతి చెందగా ప్రశాంత్ కు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సంఘటనకు బాధ్యుడైన లంబాడిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ జగిత్యాల నరేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కరీంనగర్ కోర్టు జడ్జీ

**మల్యాల, ప్రభాత వార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని సోమవారం కరీంనగర్ జిల్లా కోర్టు జడ్జి ప్రతిమ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ప్రధాన పార్టీలకే పోటీనిస్తున్న చెన్నమనేని శ్రీనివాస్‌రావు



**కోరుట్ల, ప్రభాతవార్త**

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కోరుట్ల నియోజకవర్గం నుండి బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలతో పాటూ బీఎస్పీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌తో పాటూ స్వతంత్ర అభ్యర్థులను కలుపుకొని మొత్తం 15మంది పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుండి నర్సింగరావు, బీజేపీ నుండి ధర్మపురి అరవింద్, బీఆర్ఎస్ నుండి సంజయ్‌కుమార్‌లు పెద్ద ఎత్తున్న ప్రచారాలు నిర్వహిస్తు తామంటే తాము గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలో ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ నుండి చెన్నమనేని శ్రీనివాస్‌రావు పోటీలో ఉన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ప్రధాన పార్టీలకు ధీటుగా ప్రచారాలు చేపడుతూ సింహం గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారాలు సాగిస్తున్నాడు. ఇప్పటికే ఎవరి అంచనాల్లో వారు ఉంటే శ్రీనివాస్‌రావు ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారాడు. గల్ఫ్ ఏజెండా, షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని, రైతులకు అండగా ఉంటామన్న ప్రధాన లక్ష్యంగా ముందుకు రావడం, కోరుట్ల నియోజకర్గంలో సుమారు 20వేలకు పైగా గల్ఫ్ కార్మికులు ఉండడం, వారి కార్మికుల ఓటు శ్రీనివాస్‌రావుకే మద్దతు ప్రకటిస్తూ గల్ఫ్ జేఏసీలు తీర్మాణాలు చేయడంతో శ్రీనివాస్‌రావుకు కలిసి వచ్చే విషయం. కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 2లక్షల 40వేల ఓట్లుండగా అందులో సుమారు గల్ఫ్ కార్మికులు, రైతులు 60వేలకు పైగా ఉండడంతో వారిపైనే ఆశలు పెట్టుకోవడంతో తాను కూడా ప్రధాన పార్టీలకు ధీటుగా సమాధానం చెబుతానని ఆశతో ఉన్నారు. ఏది ఏమైనప్పటికి కోరుట్లతో చెన్నమనేని శ్రీనివాస్‌రావును కలుపుకొని చతుర్ముఖ పోటీ నెలకొంది. నేటి సాయంత్రం 5గంటలకు ప్రచారాలకు తెరపడనుండగా, తెరవెనుక ప్రచారాల్లో ఎవరు ముందుంటే ఆ అభ్యర్థి విజయం సాధించే అవకాశాలుంటాయని పట్టణ ప్రజలు ముచ్చటిస్తున్నారు.

# సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలి

### బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు



**కోరుట్ల, ప్రభాతవార్త**

ఈ ఎన్నికల్ల కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా సంజయ్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపించాలని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ప్రచారాలు నిర్వహించారు. అలాగే పట్టణానికి చెందిన కాంగ్రెస్ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి, సామాజిక సేవకుడు మునీర్, ప్రకాశంరోడ్‌కు చెందిన యువకులు కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ నుండి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకున్నారన్నారు. రైతుబంధు, రైతు బీమా, దళితబంధు, కళ్యాణలక్ష్మీ, సీయం రిలీఫ్‌ఫండ్ వంటి పథకాలు ప్రజాధారణ పొందాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారం చేపట్టబోతుందని, కోరుట్ల ఎమె ్మల్యేగా సంజయ్‌కుమార్ ఘన విజయం సాధిస్తున్నాడన్నారు. కోరుట్ల నియోజకవర్గం ఇప్పటికే అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, నాయకులు అన ్వర్, రహీంపాషా, భూపెల్లి నగేష్, నసీరుద్దీన్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం : ఓయూ జేఏసీ



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నిధులు, నియామకాల కోసమని, కానీ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు నియామకాలు చేపట్టకుండా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారని ఓయూ జేఏసీ అధ్యక్షుడు గజ్జెల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మహేష్‌లు అన్నారు. పట్టణంలోని పాటూ మండలంలోని అయిలాపూర్, మాదాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓయూ పరిధిలో సుమారు 10లక్షల మంది కోచింగ్ సెంటర్‌లలో డబ్బులు ఖర్చు చేసి పరీక్షలు రాస్తే తీరా లీకేజీల పేరుతో పరీక్షలు రద్దు చేసి నిరుద్యోగుల కడుపుకొట్టారన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ రాకా చాలా మంది విద్యార్థులు చదువును కొనసాగించలేకపోయే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నిరుద్యోగ భృతి సైతం ఇవ్వలేకపోయిందన్నారు. నిరుద్యోగులకు ఎంతో నష్టం చేసిన బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు విష్ణు, చిట్టి రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

**రాయికల్, ప్రభాతవార్త**

మండలంలోని చెర్లకొండాపూర్, ఇటిక్యాల్, రామారావుపల్లె, మూటపల్లి, ఒడ్డెర కాలనీ, కొత్తపేట్ గ్రామాల్లో జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయంలో జరిగిన అభివృద్ధి, నేడు ప్రజలకు అందుకున్న సంక్షేమ పథకాల విషయంలో ప్రజలు బేరిజు వేసుకొని అభివృద్ధి చేసే పార్టీకే ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదన్నారు. మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. అర్హులైన బీడీ కార్మికులకు, వృద్ధులకు బీఆర్ఎస్ సర్కార్ వచ్చిన తర్వాత పెన్షన్లు అందిస్తామన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడైనా పేదింటి ఆడబిడ్డల పెళ్లికి పది రూపాయలైనా ఇచ్చి దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రాణి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్‌లు రాజ్యలక్ష్మీ, లావణ్యారాజేశం, తిరుపతి, వెంకమ్మ, తిరుమల్, ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు మల్లారెడ్డి, నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# వాల్ పేయిటింగ్స్‌తో ఓటర్లకు అవగాహన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రేరణ యూత్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై ఓటర్లకు వాల్ పేయింట్స్ ద్వారా సోమవారం అవగాహన కల్పించారు. ఓటూ ఓడిపోకు – ప్రలోభాలకు పొంగిపోకు, ఓటరూ మేలుకో – భవిత ఏలుకో, స్వార్థ నాయకులు వద్దు – నిస్వార్థ నేతలే ముద్దు, నోటుకెందుకు తొందర – మంచి నాయకున్ని ఎన్నుకో ముందర, ఓటు వినయోగం మన భవిత, మన బాధ్యత, అనాలోచితంగా ఓటెయ్యకు – అవినీతిపరులకు చోటివ్వకు, బీరుకు పొంగకు –బిర్యానికి లొంగకు, డబ్బుకు, మద్యానికి లొంగకండి – నేతలను ప్రశ్నించే కోల్పోకు అంటూ ఓటర్లకు మేక్కోల్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరునగరి రమణ, పండిత్ మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## పెద్ద ఎత్తున శ్రీఅయ్యప్ప మాలధారణలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలో అభినవ శబరిమల వెలుగొందుతున్న శ్రీఅయ్యప్ప ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ నిర్వాహణలో అయ్యప్పస్వామి మూలవిరాట్టుకు పంచామృతాభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అయ్యప్ప ఆలయంలో సుమారు 150మంది స్వాములు అయ్యప్ప దీక్షను స్వీకరించినట్లు ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ గురుస్వామి తెలిపారు. ఆలయంలో కార్తీక పౌర్ణమి నుండి జనవరి 14 సంక్రాంతి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించబడుతాయని, డిసెంబర్ 6న ఆరట్టు, 18న సుబ్రహ్మణ్య షష్టి, 27న అయ్యప్పజాతర, జనవరి 1లక్ష పుష్పార్చన, 14న మకర విలక్కు వేడుకలు నిర్వహించబడుతాయన్నారు.

## నర్సింగరావుకు అడుగడుగున ఘన స్వాగతం

### కోరుట్లలో నర్సింగరావు విస్తృత ప్రచారం



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని బాలాజీరోడ్, అంబేడ్కర్‌నగర్, ఏసుకొనిగుట్ట, మాదాపూర్ కాలనీ, నక్కలగుట్ట, అర్పత్‌పుర, ఇందిరారోడ్, హైదర్‌గూడ ప్రాంతాలకు ప్రచారానికి రాగా నర్సింగరావుకు అడుగడుగున ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ పాలనలో దేశ వ్యాప్తంగా మోదీ పాలనలో అవినీతి అనేది ఆకాశాన్ని అంటిందని, ప్రజా సంక్షేమం అనేది పాతాళానికి చేరిందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అవినీతి అనేది ఆకాశాన్ని అంటిందని, ప్రజా సంక్షేమం అనేది పాతాళానికి చేరిందని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, అదే విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీంలను ప్రజలకు వివరించారు. తెలంగాణ సిద్ధించక ముందు ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క కార్యకర్త కూడా లేరనే సత్యాన్ని మరచిపోకూడదన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అదే విధంగా ఉనికి కోసం పోరాటం చేసే రోజులు అతి దగ్గరలో ఉన్నాయని జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాలయంలో కార్తీక పౌర్ణమి సందడి

**మల్యాల, ప్రభాత వార్త:**

కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం మల్యాల మండలంలో పలు ఆలయాలలో భక్తుల సందడి నెలకొంది. స్థానిక శివాలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలను నిర్వహించారు. అంతేకాకుండా మహిళలు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు.

# నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశాం

**కుల సంఘాలకు భూమి అందజేశాం**
**అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి**
**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశామని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.లారీ ఓనర్స్ అసోసియేషన్‌తో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ మంత్రి రాజేశంగౌడ్‌లు సోమవారం చల్‌గల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ఫేక్ కాగితామిచ్చి లారీ ఓనర్స్‌ను జీవన్‌రెడ్డి మోసం చేసిండు.లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు 10 ఎకరాల భూమి కేటాయించాము.ఎలక్షన్ తర్వాత ప్రొసిడెంగ్ అందజేస్తాము.మైనార్టీలకు 10 ఎకరాల స్థలాన్ని మంజూరు చూశాము.మైనార్టీ వెల్‌ఫేర్ శాఖ ఉత్తర్వులు కూడా ఇచ్చింది.ఓట్ల కోసం రాజకీయం కోసం జీవన్‌రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడుతుండు.నోరు తెరిస్తే అబద్ధమే వస్తుంది.లారీ ఓనర్ అసోసియేషన్‌కు ఎస్సారెస్పీ స్థలాన్ని ఇస్తున్నట్లుగా జీవన్‌రెడ్డి ఫేక్ ప్రొసిడెంగ్‌ను అందజేసి వారిని మోసం చేసిండు.కాని మేము అలా చేయలేదు.లారీ ఓనర్స్ అసోసియేషన్ కోసం స్థల కేటాయింపుకు మున్సిపల్‌చే తీర్మానం చేయించి,సర్వేచేసి ఫైల్‌ను కలెక్టర్‌కు అప్పగించాము.ప్రొసిడింగ్ వచ్చే సమయంలోనే ఎలక్షన్ కోడ్ రావడంలో ప్రక్రియకు అంతరాయం కలిగింది.ఎలక్షన్‌లు అయిపోగానే ప్రొసిడెంగ్ పత్రాలను అందజేస్తాము.బిసి కులాలకు,ఎస్సీలకు,సైతం జాగలు కేటాయించామన్నారు.చేసిన పని చెప్పమంటే జీవన్‌రెడ్డి అబద్దాలు చెపుతున్నాడని, సింపతి కోసం తాపత్రాయపడుతున్నారని, జీవన్‌రెడ్డి జగిత్యాలకు చేసిందేమి లేదని, ఎమ్మెల్యే, మంత్రి,ఎంపిగా చేసిన రమణ, రాజేశంగౌడ్‌లు చేసినవే జీవన్‌రెడ్డి నేనుచేసినా అని చెప్పుకుంటుండు.బిఆర్ఎస్ హాయంలో రాష్ట్రంలో 1.60 లక్ష మందికి ఉద్యోగాలిచ్చి న్నామని, లక్షల మందికి ఫించన్ ఇస్తున్నామని,జీవన్‌రెడ్డి మీ హాయంలో ఎన్ని ఉద్యోగాలిచ్చింద్రు ఎన్ని పెన్షన్‌లు ఇచ్చింద్రో



చెప్పాలని అన్నారు.తీర్చిదిద్దినం వాకింగ్ ట్రాక్,ఓపెన్ జిమ్ పెట్టినం అందులో ముస్లిం మహిళలు కూడా వాకింగ్ చేస్తున్నారు.ఇదంతా కండ్ల ముందే కనపడుతుంది. కదా అందుకే పేదోల్ల పక్షాన ఉండేటోన్ని పనిచేసిటోన్ని కాబట్టే ఓట్లడుగుతున్న వైద్యునిగా ఉన్నప్పుడు ప్రజాసేవ చేసిన ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉన్నా గెలిచినంక మీ తోనే ఉండి మీ కష్టసుఖాల్లో భాగస్వామిఅయిన మీలో ఒకనిగా భావించి మరోసారి ఆశీర్వదించండి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయ్,మాజీ ఎఎంసి చైర్మన్ దామోదర్‌రావు, జిల్లా ఆర్టీఐ మెంబర్ సుధాకర్‌రావు,ఎఎంసి వైస్ చైర్మన్ ఆసిఫ్,అసోసియేషన్ అధ్యక్షులు కలీం,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలవాలని ఉదయం నుండి



**సాయంత్రం వరకు గడపగడపకు ప్రచారం**

**ఎండపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో గ్రామ అధ్యక్షుడు మామిడిపెల్లి రామయ్య ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు గడపగడపకు ప్రచారం రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలవాలని అభ్యర్థిస్తున్న విలేజ్ నాయకులు,గ్రామ అధ్యక్షుడు మామిడిపెల్లి రామయ్య సీనియర్ నాయకుడు రామడుగు రాజేష్,జిరెడ్డి మహేంధర్‌రెడ్డి, తుర్క రామిరెడ్డి,బోయినపల్లి అశోక్‌రావు,బూరుగడ్డ లచ్చయ్య, మాజీ ఎంపిటిసి తరాల గంగయ్య పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఉచితంగా విద్య,వైద్యం,పథకాలు పొందని ఇళ్లు లేదు**
**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బాగంగా జగిత్యాల మండలంలోని అంతర్గాం ఒడ్డెర కాలనీ,జగిత్యాల అర్బన్ మండలంలోని అంబరిపేట్ గ్రామాల్లో పర్యటించి కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల ఆకలితీర్చేందుకు ప్రభుత్వం ఇస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యం అందిస్తాము.దొడ్డు బియ్యం దుర్వినియోగం అవుతున్నాయనే ఉద్దేశ్యంతో ప్రతి పేదకు బియ్యం ఉపయోగపడాలనే సుద్దేశ్యంతో సిఎం కెసిఆర్ రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించేందుకు నిర్ణయం తీసుకున్నార న్నారు.పెంబట్ల-రంగపేట గ్రామాల మద్య గ్రామాల మద్యనీటి విషయమై గతంలో గొడవలు జరిగేవన్నారు.జీవన్‌రెడ్డి చెబుతున్నవన్నీ అబద్దాలేనని,అతడి మాటలు నమ్మద్దన్నారు.పెంబట్ల జగిత్యాల నియోజకవర్గంలో రంగంపేట,బుగ్గారం నియోజకవర్గంలో ఉండేదని, రెండు గ్రామాల నీటి సమస్యను ఎవరూ పట్టించుకోలేదని,ఇప్పుడు రెండు గ్రామాలు జగిత్యాల నియోజకవర్గంలోకి వచ్చాయని,కెనాల్ నుండి రంగపేట చెరువులోకి పైపు లైన్ వేయించడంతో రంగపేట తుమ్మల చెరువు,పెద్ద చెరువు నిండి కింద ఉన్న పెంబట్ల వరకు నీరు చేరుతుందని,తద్వారా రెండు గ్రామాల మద్య ఉన్న నీటి సమస్యను పరిష్కరించాలన్నారు.ఈ ఒక్క చర్య వల్ల రంగపేట,పెంబట్ల,కోనాపూర్ గ్రామాలు,ఒడ్డెర కాలనీలకు నీటి సమస్య తీరిందన్నారు.జీవన్‌రెడ్డి అమ్మమ్మ గ్రామమైన అర్పపెల్లి,తక్కల్లపల్లి గ్రావఅనంతారం, లక్ష్మిపూర్,జాబితాపూర్‌ల వద్ద సైతం చెక్‌డ్యాంలు కట్టించామన్నారు.అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశాను.సంక్షేమ పథకాలను గడపగడపకు అందించామని,30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ దామోదర్‌రావు,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సురేంధర్‌రావు,సర్పంచ్‌లు గంగాధర్,రాజమణి గంగాధర్,ఎంపిటిసి శ్రీనివాస్,మల్లారెడ్డి,రవీంధర్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి,మల్లారెడ్డి,ఆదిరెడ్డి,స్వామిరెడ్డి, సూరరెడ్డి,నారాయణ,మల్లేశం,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలీని తలపించిన కొప్పుల ప్రజా ఆశీర్వాదయాత్ర

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో గొల్లపల్లి మండలంలోని రాపెల్లి, నందిపెల్లి, శ్రీరాములపల్లి,బిబిరాజుపల్లి గ్రామాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించగా ఆయా గ్రామ ప్రజలు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ వివరించారు.కాంగ్రెస్ నేతలు,70 ఏళ్లుగా మాయ మాటలు చెబుతూ అధికారంలో కొనసాగారు, తప్పా ప్రజలకు ఎలాంటి మేలు చేకూర్చలేదని మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు.ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలు హామీలు ఇస్తూ మోసగించడమే వారి లక్ష్యం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో షరతులు లేకుండా అర్హులకు రుణాలు అందింస్తున్నామని,ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఎవరు ఏ రంగంలో



స్థిరపడాలనుకుంటే వారికి ముఖ్యమంత్రి కెసిఆర్ అలాంటి అవకాశం కల్పించారని మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పారు.రాబోయే తొమ్మిదేళ్లలో రాష్ట్రంలోని దళితులందరికీ ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.తమ స్వలాభం కోసం రైతుబంధు లాంటి పథకాలను ఆపారని లేనిపోని పసలేని విమర్శలు చేయడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.50 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామంటే ఎవరు నమ్ముతారని మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు.వాస్తవాలు చెప్పే వారి మాటలు మాత్రమే ప్రజలు విశ్వసిస్తారని చెప్పారు.ఈ ఎన్నికల్లోనూ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి గోస్కుల జలేంధర్,ఎంపిపి నక్క శంకర్,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ప్యాక్స్ చైర్మన్లు డా.రాజ సుమన్‌రావు,వెంకట మాధవరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శులు మారంపెల్లి బాబు,చౌటుపల్లి తిరుపతి,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు,మండల బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి,యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్,యూత్ కన్వీనర్ రాంచందర్‌రెడ్డి,మాజీ ఎఎంసి చైర్మన్ ముస్కు లింగారెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

## అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు గడపగడపకు ప్రచారంలో



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చందోళి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు గడపగడపకు ప్రచారంలో భాగంగా బ్రహ్మరథం పట్టిన చెందోళి గ్రామస్తులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ నాలుగు సార్లు ఓడిపోయాను ఒక్కసారి అవకాశం ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలను కోరడంతో పాటు ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని తాము ప్రకటించిన ఆరు పథకాలను అమలుపరిచి నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని టిఎస్పీఎస్సీ బోర్డును పునరుద్దరిస్తామని నిరుద్యోగులు భవిష్యత్తుకు అండగా ఉంటామని యువతకు చేయూత నిస్తామని అన్ని వర్గాల ప్రజలక చంద్రశేఖర్‌రావు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**ధర్మపురి,ప్రభాతవార్త :**
ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకల్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.ధర్మపురికి చెందిన భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు స్థానిక పవిత్ర గోదావరి స్నానాలను ఆచరించారు.అనంతరం స్థానిక శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.భక్తుల సంఖ్య అధికం కావడంతో దేవాలయాన్ని భక్తులతో నిండిపోయాయి. క్యూలైన్‌ల ద్వారా దర్శించుకున్న భక్తులు నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో గల ఉసిరిక చెట్టు కింద దీపాలను వెలిగించారు.అలాగే మరికొందరు భక్తులు స్థానిక అక్కపెల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని సైతం దర్శించుకున్నారు.



మెట్‌పల్లి వార్త



# అన్ని సర్వేలు కాంగ్రెస్ గెలుపునే ప్రకటించాయి

-కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్





మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్ని సర్వేలు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునే ప్రకటించాయని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.బెజ్జారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ఓటమి భయంతో బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పక్కా ఓటమి భయంతో తనకు మొగ్గు చూపని ప్రజలను శాపనార్థాలు పెడుతూ ఏమి మాట్లాడుతున్నారో తెలియకుండా వ్యవహరిస్తున్నాడని అట్టి వీడియోలు కూడా వైరలవుతున్నాయన్నారు. అలాగే బిజెపి అభ్యర్థి డబ్బులు, మద్యం పంచి గెలవాలని చూస్తున్నారాని కానీ ప్రజలు బిజెపి, బిఆర్ఎస్‌ల మాటలు, చేష్టలు నమ్మడానికి సిద్ధంగా లేరని వారి చూపు కాంగ్రెస్ వైపు ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు చేతి గుర్తుకు ఓటు వేసిభారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను మనస్ఫూర్తిగా అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందె మారుతి బాపూజీ, ఇల్లెందుల రాజు, కంబ సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్వింద్‌ను చిత్తుగా ఓడించి దళిత ఐక్యతను చాటాలి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను చిత్తుగా ఓడించాలని -తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ దళితులకు పిలుపునిచ్చారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో దళితులపై దాడులు, అవమానాలు, వివక్షత, కొట్టి చంపడంలాంటివి జరుగుతున్న కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మందకృష్ణ మాదిగ బిజెపి దళిత వ్యతిరేక పార్టీ అని చెప్పి ఎస్సి వర్గీకరణ ప్రధాన శత్రువు బిజెపి అని చెప్పి ఇప్పుడు బిజెపితోనే ఎస్సి వర్గీకరణ సాధ్యమని చెప్పడం భావ్యం కాదన్నారు. బిజెపి పార్టీకి 30ఏళ్ళ ఉద్యమాన్ని మాదిగల ఓట్లను మూటకట్టి తాకట్టు పెట్టాడని తెలిపారు. కేవలం అధికార దాహంతో మోసపూరితమైన మాటలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికే తప్ప మరేమి ఉండదని విమర్శించారు. కోరుట్ల బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్ దళిత రక్షణ చట్టం ఎస్సి, ఎస్టిని అత్యాచార చట్టంను లొట్టపీస్ చట్టంగా మాట్లాడటం అవివేకమని తెలిపారు. ఇలా మాట్లాడిన ధర్మపురి అర్వింద్‌ను దళితులు ఏ విధంగా ఓట్లు వేయాలని ప్రశ్నించారు. మన సంక్షేమం కెసిఆర్‌తోనే సాధ్యమని కారు గుర్తుకు ఓటు వేసి తెలంగాణాను సస్యశ్యామలంగా పరిపాలన సాధించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంహెచ్‌డి వ్యవస్థాపక అధ్యక్షుడు జున్ను కనకరాజుమాదిగ, టిఎంహెచ్‌డి జాతీయ అధ్యక్షుడు వేముల బలరాం మాదిగ, మాదిగ సంఘాల ఫ్రంట్ అధ్యక్షుడు కొక్కెర భూమన్న, ఇబ్రహీంపట్నం మండల మాదిగ సంఘం అధ్యక్షుడు బొమ్మెన గణేష్, చిట్యాల వినోద్, ఇటుక గోపి, వెంకటేష్, వెంకటేష్, రమేష్, అరుణ్, కనుక జగన్, ప్రవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి షేర్ నర్సారెడ్డి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



రాష్ట్ర టిపిసిసి కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది షేర్ నర్సారెడ్డి పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే నర్సారెడ్డికి కండువ కప్పి సోమవారం పార్టీలోకి ఆహ్వానించారు. సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు, కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడినై బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు నర్సారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఒజ్జల శ్రీనివాస్, వెల్ముల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

మల్లాపూర్ - ప్రభాతవార్త : మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో అయ్యప్ప దీక్షాపరుడైన దనరేకుల సంతోష్‌యాదవ్ నివాసంలో అయ్యప్ప స్వామి పడిపూజ సోమవారం గురుస్వామి వినోద్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురుస్వామి సమక్షంలో అయ్యప్ప దీక్షాపరులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి వేదమంత్రోచ్ఛరణాల మధ్య పూజలు నిర్వహించారు. అయ్యప్ప భజనలతో కార్యక్రమం కొనసాగింది. ఈమేరకు గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష మాలధారణతో సంపూర్ణ ఆరోగ్యం, మానసికోల్లాసం, దైవచింతన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పట్టం కట్టండి.. మళ్ళీ కారు గుర్తుకు ఓటు వేయండి

-ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే, జడ్పి చైర్‌పర్సన్



మల్లాపూర్ - ప్రభాతవార్త : నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని గుర్తించి మళ్ళీ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతలు పేర్కొన్నారు. సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన మున్నూరు కాపు సంఘ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, జడ్పిచైర్‌పర్సన్‌లు మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్‌లు జూట పార్టీలని అభివృద్ధే లక్ష్యంగా అన్ని సంఘాల అభివృద్ధికి కృషి చేసింది ఒక్క బిఆర్ఎస్ పార్టీయేనని ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి డా.సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగా మూడో సారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు పూర్తి మద్దతు ఇస్తామని మున్నూరు కాపు సంఘాల సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన మున్నూరు కాపు సంఘాల సభ్యులు, కుల బాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్సీ కవిత జగిత్యాలలో రోడ్ 'షో'

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : శాసనసభ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఎమ్మెల్సీ కవిత జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల బిఆర్ఎస్ అభ్యర్థి డా.సంజయ్‌కుమార్‌కు మద్దతుగా రోడ్‌షో కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్నారు.ఎమ్మెల్సీ కవిత జగిత్యాల జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్‌లో మధ్యాహ్నం 1.00 గంటలకు రోడ్ షో ప్రారంభించి పాత బస్టాండ్ మీదుగా,గంజి రోడ్డు,నాయుడు హాస్పిటల్,అన్నపూర్ణ చౌరస్తా మీదుగా తాహశీల్ చౌరస్తాలో నిర్వహించే కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించనున్నారు.

## బిజెపిని వీడి బిఆర్ఎస్‌లోకి ఐటి సెల్ ఇంచార్జి

-ఎమ్మెల్యే కల్వకుంట్ల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక



మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త : బిజెపి పార్టీ ఐటి సెల్ ఇబ్రహీంపట్నం మండల ఇంచార్జి, జిల్లా కోర్ కమిటి సభ్యుడు మారంపల్లి నాగరాజ్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాణవేని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజ్‌కు కండువ కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కాగా ఎంపి అర్వింద్ ప్రవర్తన నచ్చకపోవడంతోనే బిజెపి పార్టీని విడుతున్నట్లు నాగరాజు తెలిపారు. బిజెపి పార్టీని నమ్ముకున్న వారిని ఎంపి అర్వింద్ విస్మరిస్తున్నాడాని కానీ బిఆర్ఎస్ పార్టీలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత ఉంటుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్‌కు గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో బిఎస్ఎఫ్ బలగాల ఫ్లాగ్ మార్చ్



మల్లాపూర్ - ప్రభాతవార్త : శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి మల్లాపూర్ మండల కేంద్రంలో డిఎస్పి వంగ రవీంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈమేరకు డిఎస్పి మాట్లాడుతూ మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నంలో బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకత నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికి పోలీసులు ఎల్లవేళలా తోడుంటూరాని ధైర్యాన్ని కల్పించడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్‌లు అన్ని ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయుధ బలగాలతో కూడిన బిఎస్ఎఫ్ సిబ్బంది విధులు నిర్వహిస్తారాని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో మెట్‌పల్లి సిఐ లక్ష్మీనారాయణ, ఎస్సై నవీన్‌కుమార్, బిఎస్ఎఫ్ ఫోర్స్, బిఎస్ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## గంగపుత్రులను విమర్శిస్తున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవం

-ఖండించిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త : గంగపుత్రులను తాను విమర్శిస్తున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. సోమవారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నేతలు కావాలనే కుట్రపూరితంగా తనపై ఆరోపణలు చేయాలనే ఉద్దేశ్యంతో సోషల్ మీడియాలో వీడియో వైరల్ చేస్తూ తనను బదనాం చేస్తున్నారాని తెలిపారు. గంగాపుత్రులు ఎవరూ అట్టి వార్తలను నమ్మరాదని తాను ఎటువంటి వ్యక్తినో 15సం.లుగా గంగపుత్రులు, ప్రజలు చూస్తున్నారని నియోజకవర్గ ప్రజలతో కులమతాలకు అతీతంగా అందరిని కలుపుకుపోయి అభివృద్ధి పాలనను కొనసాగించినట్లు తెలిపారు.

# బిజెపిని ఓడించడం ద్వారానే రాజ్యాంగం కాపాడుకోగలుగుతాం

**- దళితుల సమస్యలను ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి**

**- కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో కోటి సంతకాల సేకరణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపిని తిరిగి అధికారంలోకి రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాల, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ అని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కెవిపిఎస్ కార్యాలయం వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. బిజెపి అధికారం లోకి వచ్చిన తరువాత దళితుల మీద పెద్ద ఎత్తున దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని అన్నారు. బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం దాడులు, దౌర్జన్యాలకు తెగబడుతున్న పెత్తందారులకు కొమ్ముకాస్తున్నదని, భారత రాజ్యాంగ హక్కులను అమలు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధపడటం లేదని అన్నారు. జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫారస్సు మంత్రి కోనేరు రంగారావు కమిటీ భూ సిఫారస్సులను అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం సిద్ధ పడలేదని అన్నారు. దళితుల సమస్యలను ఎన్నికల ఎజెండాలో చేర్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ప్రజా సంఘాల నాయకులు మోదుంపల్లి శ్రవణ్, కుమ్మరి నవీన్, అరికిల్ల రామలక్ష్మి, తిరుపతి, ఖాజా, నరేష్, సదయ్య, రీనా కమల్, లక్ష్మి నర్సయ్య తదితరులున్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- మంథని సిఐ గడిగొప్పుల సతీష్**

ముత్తారం, ప్రభాతవార్త.



ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో ఓటర్లు ఓటు హక్కు వినియోగిం చుకోవాలని మంథని సిఐ గడిగొప్పుల సతీష్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాలతో ముత్తారం మండ లం ఖమ్మంపల్లి గ్రామంలో సిఎపిఎఫ్ కేంద్ర సాయుధ బలగాలతో రూట్ మార్చ్‌ను సోమవారం నిర్వహించారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడం ఎలాం టి భయాందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వారికి భద్రతా భావం కల్పించడానికి ఈ రూట్ మార్చ్ నిర్వహించినట్లు సిఐ సతీష్ తెలిపారు. కార్యక్రమంలో ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావుతోపాటు రామగిరి, మంథని ఎస్ఐలు, 50 మంది సిఎపిఎఫ్ సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## సాయి బాబా 98వ జన్మదినం సందర్భంగా దీనార్థులకు దుప్పట్ల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలో నివ సించే దీనార్థులు చలితో బాధ పడకుండా ఉండటానికి సాయి బాబా 98వ జన్మదినం సంద ర్భంగా ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నూక రమేష్ వాణి దంపతులు 30 చెద్దర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవాదల్ రాజు, బుగ్గాజీ, లింగమూర్తి, ఎస్ఎంఎస్ ప్లాంట్ మెనేజర్ శరవనన్, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్, మణిదీపిక, అన్వేష్, శంకరయ్య తదితరులున్నారు.

## గోదావరిఖని టూటౌన్ పరిధిలో ఫ్లాగ్‌మార్చ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం సిపి రెమా రాజేశ్వరీ ఆదేశాల మేరకు గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో టూటౌన్ పరిధిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రజలలో భయాందోళనలు ఉండకుండా ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలని టూటౌన్ పోలీసులు, జార్ఖండ్ స్టేట్ ఆర్మ్‌డ్ పోలీసులు సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జనగామ, సుందిళ్ల గ్రామాల్లో ఈ ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది, 60 మంది జార్ఖండ్ స్టేట్ ఆర్మ్‌డ్ పోలీసులున్నారు.

## ప్రయాణికులను కలిసి ఓటు అభ్యర్థించిన రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్నికల ప్రచారంలో భాగంగా గోదావరిఖని బస్టాండ్‌లో సోమవారం ఉదయం ప్రయాణికులను కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

## శివాలయంలో పూజలు చేసిన రాజ్‌ఠాకూర్ దంపతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలోని శివాలయం, రాంమందిర్, మార్కండేయ శివాలయంలో రామ గుండం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ రాజ్‌ఠాకూర్ దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## రామగిరిలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్


రామగిరి-ప్రభాతవార్త



రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సెంటినరి కాలనీలో మంథని సీఐ జి.సతీష్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈనెల 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అందరూ శాంతియుత వాతా వరణంలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడ కుండా, ఫ్రీ ఇన్సిడెంట్ ఆఫ్ ఎలక్షన్స్ గా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తోడ్పడాలని తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతలను కొనసాగించుటకు అందరు సహకరించాలని తెలియ జేసారు. ఎవరికైన అసాంఘీక కార్యకలాపాల గురించి తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్, దివ్య, ఏ.మధుసుదన్ రావు, కిరణ్, రాణి, కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది మరియు రామగిరి పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలో కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని శైవ క్షేత్రలలో శివ నామసర్మణంతో మారుమోగాయి. శివనగర్ శివాలయంలో భక్తులు పెద్ద ఎత్తున పరమేశ్వరుడికి జలభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీప ధానం, దీపాలు అలయంలో వెలిగించారు. సాయిబాబా అలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్యనారయణ వ్రతాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున్న అలయంలో సాయంత్రం దీపాలను వెలింగించారు.

## సింగరేణి సమస్యలు పరిష్కరించే వారికే ఓటు వేయండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి సమస్యలు పరిష్క రించే వారికే ఓటు వేయాలని కార్మికులను కోరుతూ ఆర్జీ 2 ఏరియాలో సిఐటియు యూనియన్ అధ్యక్షులు కుంట ప్రవీణ్ ఆధ్వర్యంలో ఓసిపి 3, సిహెచ్‌పి, వికెపి మైన్‌లో నాయకులు సోమవారం కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రలోభాలకు లోను కాకుండా నీతి నిజాయితీతో ఓటు వేసి ఒక ఓటరుగా మన కర్తవ్యం నెరవేర్చాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, నర్సింహులు, శ్రావణ్, వినయ్, ప్రశాంత్, విజయ్, భూమయ్య, వెంకట నర్సయ్య, సారంగం, లక్ష్మిరాజ్యం, సాంబ రావు తదితరులున్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేసి.. కర్ణాటక ప్రజలు చంపలేసుకుంటున్నారు

మొదటి పేజీ తరువాయి

సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి తలపెట్టిన రోడ్‌షో కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆశేశంగా తరలివచ్చిన ఓటర్లను చూసి, కేటీఆర్ ఉత్సాహంతో మాట్లాడారు. నాటి తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ఉద్యమకారులని కాల్చి చంపిన దుర్మార్గపు ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. బీజేపి మాటలు తప్ప పనిచేయలేదని, అది మాటల పార్టీ అని కేటీఆర్ ఎద్దేవ చేసారు. తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు ఇప్పటికి యావత్తు రైతాంగానికి 11సార్లు, 70లక్షల మంది రైతులకు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. ఈనెల 28 మంగళవారం రైతులకు రైతుబంధు ఇవ్వడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేయగా, వారు సానుకూలంగా స్పందించి, 28తేదిలోపు రైతుబంధు ఇచ్చుకోవాలని, అనుమతులు ఇవ్వగా, కాంగ్రెస్, బీజేపి పార్టీలు రైతులకు రైతుబంధు ఇవ్వద్దంటూ లేఖలు రాసి నిలిపివేసిన దుర్మార్గులని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. రైతుల ఖాతాలలో రైతుబంధు వేస్తే రైతులంతా బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి కుట్రలు పన్ని రైతుబంధు ఆపించారని, కేటీఆర్ ఆరోపించారు. రైతుల నోటికాడికి వచ్చిన ముద్దను లాక్కున్నట్లు చేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బీజేపి, కాంగ్రెస్ పార్టీల సన్నాసులకు ప్రజలు ఓటుతో బుద్దిచెప్పాలని కేటీఆర్ తన ప్రసంగంలో పిలుపునిచ్చారు. 2014ముందు తెలంగాణలో కరెంట్ కష్టాలు ఎలా ఉండేవో ప్రజలకు తెలుసునని, అప్పటికి, ఇప్పటికి కరెంట్ వినియోగం పెరిగిన, 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. తెలంగాణ ప్రజలకు కరెంట్ కావాలో...? కాంగ్రెస్ కావాలో...? ప్రజలే నిర్ణయించుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 3గంటల కరెంట్ ఇచ్చి, 10హెచ్‌పి మోటర్ పెట్టుకోమంటున్నారని, అంత ఆర్థిక స్థోమత తెలంగాణ రైతులకు లేవన్నారు. 30వ తేదిన ఓటు వేసేముందు ప్రజలు ఒక్కసారి ఆలోచించి, విజ్ఞతతో ఓటు వేయాలని కేటీఆర్ విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. రైతుబంధు, రైతుభీమా, ధరణి రద్దు చేసి, మళ్లీ పట్వారీ వ్యవస్థను తీసుకోచరావడానికి కుట్రలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. బీజెపికి ఓటు వేస్తే.. రైతుల వ్యవసాయ బావుల కాడ మోటర్లకు మీటర్లు బిగిస్తామని, బాహటంగా చెబుతున్నారని ఆయన అన్నారు. నరేంద్రమోడి జందన్ ఖాతాలు తెరిచిన పౌరులకు 15లక్షల రూపాయలు వేస్తామని ఈరోజు వరకు 15రూపాయలు కూడా వేయలేదని కేటీఆర్ తీవ్రంగా దుయ్యబట్టారు. 15లక్షల రూపాయలు బీజెపి బ్యాంకు ఖాతాలలో జమచేసి అప్పుడు ఓట్లు అడగాలని కేటీఆర్ డిమాండ్ చేసారు. దేశంలో నిత్యవసర వస్తువులు ఆకాశాన్నంటిపోయాయని, పేద, మధ్య తరగతి ప్రజలకు ధరలు అందుబాటులో లేకుండా పోయాయని ఆయన అన్నారు. మోడి ప్రియమైన ప్రధాని కాదని.. పిరమైన ప్రధాని అంటూ ప్రజలు అంటున్నారని కేటీఆర్ తెలిపారు. రేపు జరుగుతున్న ఎన్నికలలో ప్రజలు దూరదృష్టితో ఆలోచించి ఓటు వెయ్యకపోతే రానున్న 5సంవత్సరాలు నష్టపోతామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగా రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో 18సంవత్సరాలు నిండిన ప్రతి



మహిళకి సౌభాగ్యలక్ష్మి పథకం కింద ప్రతినెల 3000రూపాయలు ఇవ్వుడు ఇస్తున్న పెన్షన్ 5వేలకు పెంచుతున్నామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించబోతున్నామని, ఆరోగ్యశ్రీని 5-15 లక్షల మేర పెంచనున్నామని కేటీఆర్ ప్రజలకు భరోసా ఇచ్చారు. 9సంవత్సరాల పాటు చిన్న చిన్న పొరపాట్లు జరిగి ఉండవచ్చునని, వాటన్నంటిని సరిచూసుకుంటామని కేటీఆర్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఓటర్ల దమ్ముచూపాలి, దుమ్ము రేపాలి.. కౌశిక్‌రెడ్డిని సిరిసిల్ల కంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ చేతులెత్తి ప్రజలకు అభివాదం చేసారు. కౌశిక్‌రెడ్డిని గెలిపిస్తే హుజురాబాద్‌కు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చే బాధ్యత తాను తీసుకుంటానని కేటీఆర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, జెడ్పిచైర్‌పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్లు తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, గందె రాధిక, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, దేశిని స్వప్న, తాళ్లపెల్లి శ్రీనివాస్‌లతో పాటు వేలాది మంది ఓటర్లు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**వేములవాడ, ప్రభాతవార్త:** నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బిఎస్ఎఫ్ అధికారులు, సిబ్బందితో ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధులపై పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అన్ని విధుల్లో కేంద్ర బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని అన్నారు. కేంద్ర సాయుధ బలగాలను క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లలో రూట్ బందోబస్త్, స్ట్రాంగ్ రూం, కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచామని అన్నారు. అలాగే చెక్ పోస్టు దగ్గర పటిష్ట నిఘా ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి గొడవలు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడాని ప్రతి అధికారి కృషి చేసి ఎన్నికలు విజయవంతం చేయాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రత భావాన్ని కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్, ఎస్ఐ రమేష్, బిఎస్ఎఫ్ కమాండెంట్, బిఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం నియోజక వర్గ ప్రజలకు రక్షకుడిగా ఉంటా

- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్‌రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ ప్రజలకు రక్షకుడిగా ఉంటానని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్‌రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం నియోజక వర్గ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో సోమవారం దుర్గానగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరాలని తెలిపారు. రామగుండం ప్రాంత అభివృద్ధి కోసం నా చివరి జీవితం వరకు పని చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులకు భయపడవద్దని అన్నారు. మీకు అండగా ఉంటానని తెలిపారు. రామగుండం నియోజక వర్గ ప్రజల కష్టాలను తీర్చడానికి సర్వస్వం త్యాగం చేస్తానని, పోలింగ్ స్టేషన్‌లో ఎలా పని చేయాలో బూత్ కమిటీ అవగాహన కల్పించారు. 30న జరిగే ఎన్నికల్లో ఈవిఎం మిషన్‌లో 4వ నెంబర్ చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

# మరోసారి అవకాశం ఇస్తే రామగుండాన్ని అన్ని రకాల అభివృద్ధి చేస్తా

- రామగుండంలో 1200 మెగావాట్ల విద్యుత్ కేంద్రం
- తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేస్తా
- జనగామ త్రిలింగేశ్వర ఆలయాన్ని 10 కోట్లతో అభివృద్ధి చేస్తా
- బుగ్గను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం
- 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మిస్తా
- 2వ ఇంక్లయిన్, 5వ ఇంక్లయిన్ మోరీలను ఆధునీకరిస్తా
- 46 హామీలతో ప్రణాళిక ప్రకటించిన

బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఎమ్మెల్యేగా మరో అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం ప్రజలు తమ నిర్ణయాన్ని విలక్షణమైన రీతిలో తెలియ పరుస్తారని ఆయన అభిప్రాయ పడ్డారు. సోమవారం నాడు గోదావరిఖని చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018వ సంవత్సరంలో ప్రజల ఆశీర్వాదం వల్ల ఆనకు రామగుండం ప్రజలకు సేవ చేసే అవకాశం కలిగిందని ఆయన తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక రెండు సంవత్సరాల పాటు దేశంలో పెద్ద ఎత్తున మహమ్మారి వల్ల ప్రతి నిత్యం కరోనా మహమ్మారి పరిణామాల నేపథ్యంలో ప్రతి నియోజక వర్గంలో ఏ సమయంలో ఎలాంటి విపత్తులు సంభవిస్తుందని భయం భయంతో కాలం వెల్లదీశామని, ఈ విషమ పరిస్థితులను ఛేదించుకొని అందరం ఆరోగ్యంగా బయట పడ్డామని తెలిపారు. ఆ తరువాత ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అయినప్పటికీ గత రెండు సంవత్సరాల కాలంలో తన ప్రతిపాదనలు అంగీకరించి సిఎం కెసిఆర్ ఈ ప్రాంతంలో మెడికల్ కాలేజీ అవసరమని భావించి గోదావరిఖని కేంద్రంగా ఏర్పాటు చేయడం మనందరి అదృష్టంగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోఒక సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఒక జిల్లా స్థాయి కోర్టు భవనం నిర్మాణం కోసం నిధులు సాధించిన ఘనత మన అందరిది అని ఆయన అన్నారు. రానున్న కాలంలో మీరంతా మరోసారి ఆశీర్వదిస్తే మెడికల్ కాలేజీ అనుబంధంగా ఒక నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే సింగరేణి కార్మికుల సౌకర్యార్థం శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారం చేస్తామని, అలాగే రామగుండం బి పవర్ స్టేషన్ ఆవరణలో 1200 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం గల థర్మల్ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సింగరేణి కార్మికులు చాలా కాలం నుంచి ఎదుర్కొంటున్న దారి సమస్య 2, 5వ ఇంక్లయిన్ మోరీ వద్ద సమస్య పరిష్కారం చేయిస్తామని తెలిపారు. జనగామ త్రిలింగేశ్వర ఆలయానికి పది కోట్ల రూపాయల వ్యయంతో ఆధునీకరిస్తామని, బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి పరిచి అక్కడ పిక్ నిక్ స్పాట్‌గా మంచి ఉద్యానవనంతో విహార క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తానని, అలాగే అనేక ఆలోచనలతో రామగుండం ప్రజలు ఊహించని విధంగా అభివృద్ధి చేస్తానని, తనకు మరో అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రామగుండం నియోజకవర్గ బిఆర్ఎస్ ఎన్నికల ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, నాయకులు కౌశిక హరి, ఎస్.మురళీధర్ రావు, పిటి.స్వామి, జావిద్ పాషా, రాజేష్ తదితరులున్నారు.



# స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ల భద్రత ఏర్పాట్లు పరిశీలన

- పరిశీలించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని స్థానిక గవర్నమెంట్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజూరాబాద్, అసెంబ్లీ నియోజకవర్గాల కొరకు ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్‌ల యొక్క భద్రత పరమైన ఏర్పాట్లను సోమవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి స్వయంగా పరిశీలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం పోలైన ఈవిఎంల భద్రతకై నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాలుల వద్ద పూర్తిస్థాయిలో అవసరమయిన పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసామని తెలిపారు. వీటి భద్రతకై కేంద్ర సాయుధ బలగాలని కేటాయించామన్నారు. విధుల్లో ఉన్న అధికారులకు తగు సూచనలు చేశారు. ఎటువంటి లోపాలు లేకుండా పూర్తిస్థాయిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, కౌంటింగ్ ముగిసే వరకు ఎటువంటి భద్రతాపరమైన సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు. టౌన్ ఏసీపీ నరేందర్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ రామచందర్ రావు, కేంద్ర సాయుధ బలగాలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గెలిచిన తర్వాత తప్పక ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం





**- డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**శంకరపట్నం, ప్రభాత వార్త:** ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలపించాలని, కాంగ్రెస్ గెలిచిన తర్వాత తప్పక ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం శంకరపట్నం మండలం కేశవపట్నంలో కవ్వంపల్లి ప్రచారం నిర్వహించగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని డప్పు చప్పుళ్ళతో ఆహ్వానించారు. అలాగే పాపయ్యపల్లి, కేశవపట్నం, వంకాయ గూడెం గ్రామాలలో రోడ్ షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ.... తెలంగాణ ఏర్పడిన తర్వాత దళితుడిని సిఎం చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమిని ఇస్తానని, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం మిల్లర్లు క్వింటాల్ కు 5 నుండి 10 కిలోల వరకు కటింగ్ పేరిట దోపిడి చేసిన ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు కనీసం నష్టపరిహారం కూడా అందించని ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు రూ. 2500 నగదు, రూ. 500 లకే గ్యాస్ అందిస్తామని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రాష్ట్రంలోని ప్రజలందరికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడతామని తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్, యువ వికాస పథకం ద్వారా విద్యార్థులకు ఐదు లక్షల విద్య భరోసా రుణం, చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి బద్రి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ బండారి స్వప్న తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, జిల్లా మాజీ ఎంపిటిసి ఉప్పుగల్లు మల్లారెడ్డి, మండల కార్యదర్శి నాంపల్లి తిరుపతి, జేఏసి అధ్యక్షుడు రహీముద్దీన్, నాయకులు ఆరిఫ్, ఊకంటి మధుకర్, కోరం రాజు, జంగిలి సంపత్, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## 48 గంటల సైలెన్స్ పీరియడ్‌లో ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్‌లను ప్రసారం చేయడం నిషేధం

**- బల్క్ ఎస్ఎంఎస్‌ల ప్రసారాలను నిశితంగా పర్యవేక్షించాలి**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ ప్రభాతవార్త:** ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికలను సందర్భంగా పోలింగ్‌కు ముందు 48 గంటల సైలెన్స్ పిరియడ్‌లో రాజకీయపరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు 48 గంటల ముందు అనగా మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి ఈనెల 30న సాయంత్రం 5 గంటల వరకు సైలెన్స్ పీరియడ్‌లో రాజకీయపరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్ ప్రసారాలను ఎన్నికల కమిషన్ నిలుపుదల చేయవలసిందిగా ఆదేశించిందని, అందులో భాగంగా జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల పోటీలో అభ్యర్థులు తమ ప్రచారంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా అభ్యంతరకమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపరాదని తెలిపారు. అభ్యంతరమైన ఎస్ఎంఎస్‌లను పంపినట్లయితే విచారణ జరిపి భారత శిక్ష స్మృతి(ఐపీసీ) ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తన నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు/ఆదేశాల మేరకు పంపిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా ఎస్ఎంఎస్‌లను పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోల్ముగయ్యడానికి నిర్ణయించిన 48 గంటల నిశ్శబ్ద వ్యవధిలో రాజకీయ స్వభావం గల ఎస్ఎంఎస్ ప్రచారాలను నిషేధించాలని, అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఈ ఆదేశాలపై అప్రమత్తంగా ఉంటూ మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి ఈనెల 30 సాయంత్రం 5 గంటల పోల్ ముగసే వరకు సంక్షిప్త సందేశాలను పంపరాదని పేర్కొన్నారు.

## ఎంసిఎంసి అనుమతి తప్పని సరి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నవంబర్ 29, 30న పత్రికలలో జారీ చేసే ఎన్నికల సంబంధిత ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి తప్పని సరని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం మంథని నియోజక వర్గంలో పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు అనగా నవంబర్ 28 సాయంత్రం 4గంటల నుంచి, రామగుండం, పెద్దపల్లి నియోజక వర్గంలో నవంబర్ 28 సాయంత్రం 5గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ పాటించాలని, సైలెన్స్ పిరియడ్‌లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచూరించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించినందున, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు.

## రైతుల నోటికాడ బుక్క గుంజుకున్న కాంగ్రెస్

**రైతుల సంక్షేమం కోరేది బిఆర్ఎస్ పార్టీ**

**దగకోరు కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేద్దామా ఒక్కసారి ఆలోచించాలి**

**వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో**

**మున్సిపల్,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్**



**వెల్గటూర్,ప్రభాతవార్త :** యాసంగి పంటకు రైతులకు పెట్టుబడి సాయం అందజేయాలని ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ ఎలక్షన్ కమిషన్ అడిగితే మొదట పర్మిషన్ ఇచ్చినట్లే ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఎలక్షన్ టైంలో రైతుబంధు ఇస్తే బిఆర్ఎస్ పార్టీ వాళ్ళ,కారు గుర్తుకు లాభం జరుగుతుందని,ఎలక్షన్ కమిషన్‌తో మాట్లాడి రైతుల నోటికాడ బుక్క గుంజుకున్నారని మున్సిపల్,ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ధ్వజమెత్తారు.సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ధర్మపురి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద యాత్రలో ఆయన మాట్లాడారు.ధర్మపురి నియోజకవర్గ రైతన్నలకు నేను విజ్ఞప్తి చేస్తున్న మీరు ఎవరు ఆందోళన చెందుతూ ఆగం కావాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి ఇప్పుడే అంటున్నాడు.తెలంగాణలో ఉన్నది భీద బిక్కి రైతులు వీళ్లకు మహా ఐతే 2 నుంచి 3 ఎకరాలు ఉంటది 3 గంటల కరెంటు 10 హెచ్‌పి మోటార్‌తో సరిపోతాది అంటున్నాడు.తెలంగాణ రైతుల ఏ మోటార్ వాడుతున్నారో తెల్వని సన్యాసులకు,దగకోరు కాంగ్రెస్‌కు తెలంగాణ రాష్ట్రం అప్పజెప్పుతే తెలంగాణ రైతుల పరిస్థితి ఎట్లా ఉంటాదో ఒక్కసారి ఆలోచించాలని రైతులను కోరారు.రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంటు,కర్ణాటక ముఖ్యమంత్రి 5 గంటల కరెంటు అంటాడని,వీళ్ల తెలివి ఎట్ల ఉందో మన రైతన్నలు గమనించాలన్నారు.ఎలక్షన్ రోజు మీరు డబ్బాలో ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా మీకు మీరే ప్రశ్నకు సమాధానం చెప్పుకోవాలని అన్నారు.కరెంటు కావాలో కాంగ్రెస్ కావాలో మీరే ఆలోచించుకోవాలని అన్నారు.ధర్మపురి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఈశ్వర్ దొరకడం మీ అదృష్టం,119 నియోజకవర్గాల్లో ఇంత సౌమ్యుడు లేడు,ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి తప్పా వేరే ధ్యాస లేని గొప్ప నాయకున్ని గెలిపించుకోవాలన్నారు. సెంటిమెంట్లకు పడిపోకుండా కారు గుర్తుకు ఓటేసి ఇక్కడ కొప్పుల ఈశ్వర్‌ను,మూడోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. ఎంపి వెంకటేష్‌నేత,జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్, ఎంపిపి కునమల్ల లక్ష్మిలింగయ్య,జెడ్పిటిసి బి.సుధారామస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, బాదినేని రాజేందర్, రామ్మోహన్‌రావు, రంగారావు,సుధీర్‌రావు, పొనుగోటి విజయ రంగారావు, ఎంపిటిసి పెద్దూరి హారిక భరత్, గంగుల అశోక్, చల్లూరి రాంచంద్రంగౌడ్, జూపాక కుమార్, మూగల సత్యం,రంగు తిరుపతి, కొప్పుల సురేష్, వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రామగుండం కమీషనరేట్‌లో 144 సెక్షన్ అమలు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు తేదీ నవంబర్ 28వ సాయంత్రం 5గంటల తరువాత నుంచి డిసెంబర్ 1వ తేదీ ఉదయం7గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు రామగుండం సిపి రెమా రాజేశ్వరీ తెలిపారు. రామగుండం కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ ముంది గుంపులు గుంపులుగా తిరగవద్దని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించవద్దని, ప్రదర్శించవద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. వియోజత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దని అన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఉరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నెరంగా పరిగణించడంతోపాటు సదరు వ్యక్తులపై, ఎన్నికల సంఘం యొక్క నియమ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు, రాష్ట్ర శాసన సభకు జరుగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, ఎన్నికల ప్రచారం పెద్దపల్లి, రామగుండం నియోజక వర్గంలో నవంబర్ 28 సాయంత్రం 5గంటలకు, మంథని నియోజక వర్గంలో 4గంటలకు నిలిపివేయాలని, పోలింగ్ అనంతరం ఈవిఎం యంత్రాల తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సిహెచ్.మధుమోహన్, మంథని రిటర్నింగ్ అధికారి వి.హనుమ నాయక్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# ప్రణవ్ అనే నేను.. హామీ ఇస్తున్నాను..

**- ఆరు గ్యారెంటీలను నియోజకవర్గంలో అమలు చేస్తానని..**

**రాములోరి గుళ్లో ప్రమాణం చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరగబోతున్న శాసనసభ సాధారణ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా సబ్బండ వర్గాల ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. ఆ మార్పు జరగాలి.. ప్రజాస్వామ్య కాంగ్రెస్ పాలన రావాలని హుజురాబాద్ నియోజకవర్గంలోని అపరభద్రాది పేరుగాంచిన ఇల్లందకుంట రాములోరి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని, 100 రూపాయల స్టాంప్ కాగితంపై రాసి సంతకం చేసి సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలకు హామీ పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ప్రణవ్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పని పార్టీ అని, ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల సంక్షేమ ఫలాలను నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబానికి అందే విధంగా హుజురాబాద్ బిడ్డగా నిర్విరామంగా కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని ప్రణవ్‌బాబు తెల్చి చెప్పారు. హుజురాబాద్ నియోజకవర్గం రానున్న 5సంవత్సరాలలో ఆశించిన మేర అభివృద్ధి జరగుతుందని, నియోజకవర్గంలో రైతుల సంక్షేమం, నిరుద్యోగ యువతి, యువకుల సంక్షేమం, మండలానికి ఒక స్టడీ సెంటర్ ఏర్పాటు కార్పోరేట్ స్థాయి విద్య అందించేందుకు ప్రతి మండలంలో అంతర్జాతీయ స్థాయి పాఠశాలల నిర్మాణం చేపడతామని ప్రణవ్‌బాబు తన బాండ్ పేపర్లో పేర్కొన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని, ఆ పార్టీల నాయకుల మోసపూరిత మాటలను ఎవ్వరు నమ్మవద్దని ప్రణవ్‌బాబు ప్రజలకు విజ్ఞప్తిచేసారు. రాష్ట్రంలో ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని, హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మీ ప్రతినిధి ఉంటేనే సమగ్రంగా అభివృద్ధి జరుగుతుందని ప్రణవ్‌బాబు విజ్ఞప్తి చేసారు. ఎందరికో అవకాశం ఇచ్చారు.. మీ బిడ్డగా నన్ను ఒక్కసారి ఆశీర్వదించండి.. మీ వాకిళ్లలో సేవకునిగా పనిచేస్తానని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు నమస్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, తుమ్మేటి సమ్మిరెడ్డి, దొంత రమేష్, కె సుగుణాకర్‌రెడ్డి, రాగి విజయ్‌కుమార్, యండి సలీంలతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

## కారు గుర్తు గెలుపు.. ధీమాలో బిఆర్ఎస్ నేతల ప్రచారం..

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి తో పాటు పలు గ్రామాల్లో సోమవారం బిఆర్ఎస్ నేతలు కారు గుర్తు గెలుపు ధీమాతో ఇంటింటా నేతలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నేత పరిపాటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... కేసీఆర్ 10 సంవత్సర కాలంలో చేసిన రైతు రుణమాఫీ, 24 గంటల ఉచిత విద్యుత్, రైతులకు పెట్టుబడి సహాయం, ఆసరా పెన్షన్ లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముభాకర్ లాంటి పథకాలను అమలు చేసి ఆదర్శంగా నిలిచిందన్నారు. రేపు అధికారంలోకి వస్తే 400 లకు గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు నెలకు మూడు వేలు పెన్షన్ లతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు.

వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో అదే గ్రామానికి చెందిన యువకులు బిఆర్ఎస్ లో చేరేందుకు రాగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నేతలు తాళ్ళపల్లి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు తిప్పని ప్రశాంత్, నేతలు తిప్పని సంతోష్, పరశురాములు, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మద్దతుగా ఇంటింటికి ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం రెండోవ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు. ధర్మారంలో సోమవారం వార్డు కౌన్సిలర్ మారపెల్లి భిక్షపతి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారెపల్లి రామస్వామి, మారెపల్లి శ్రీనివాస్, ఇంజపెల్లి రవి, వీరస్వామి, వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లో టిఆర్ఎస్ విస్తృత ప్రచారం

ఎలిగేడు, ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని సోమవారం ఎలిగేడు, సుల్తాన్‌పూర్, ధూళికట్ట, ముప్పిరిగోల, లాలపల్లి, ర్యాకేల్‌దేవ్‌పల్లి గ్రామాల్లో ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్సయ్య, ఎలిగేడు మాజీ ఎంపిపి కవ్వంపల్లి లక్ష్మి దుర్గయ్య, సర్పంచి ఐలయ్యయాదవ్, విజయేందర్‌రెడ్డి, ధూళికట్ట గ్రామశాఖ అధ్యక్షులు మారం కొమురయ్య, బద్దం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరగుతుందని కారు గుర్తుకు ఓటు వేసి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

## కేటీఆర్ రోడ్ షో కదిలి వెళ్లిన టిఆర్ఎస్ శ్రేణులు

ఎలిగేడు, ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని సోమవారం తెలంగాణ మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు సుల్తానాబాద్‌లో నిర్వహించిన రోడ్ షోకు ఎలిగేడు ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్‌రావుల ఆధ్వర్యంలో సర్పంచి ఐలయ్యయాదవ్‌లతో పాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

## కుమ్మరికుంట గ్రామంలో గోపూజ

జూలపల్లి, ప్రభాతవార్త :

జూలపల్లి మండలంలోని కుమ్మరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి



ఆలయం వద్ద కార్తీక పౌర్ణమి శుభ సందర్భంగా గో సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా గోపూజ నిర్వహించారు. గోవులను పూజిస్తే సమస్త దేవతలను పూజించినట్లే అని, సమస్త మానవాళి ప్రజలు సంరక్షించాలని వాటి సంతతని కాపాడాలని అన్నారు. అనంతరం కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గో సేవ ప్రముక్ మంద మల్లేశం, తమ్ముడవేణి మధుకర్, పబ్బాల శంకర్, గోపాల్‌రెడ్డి, ఆవుల శ్రీనివాస్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ గెలుపు కోసం పూజలు..

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు గెలుపు కోసం జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలోని శివాలయంలో కోరపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ప్రణవ్ గెలుపొందాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ ప్రాంత ప్రజలు అధిక మెజార్టీతో ప్రణవ్ ను గెలిపించాలని గ్రామంలో గడప గడపకు వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, పొన్నం చంద్రమౌళి గౌడ్, పోల్సాని ప్రభాకర్ రావు, పోల్సాని సంతోష్ రావు, కల్లెపల్లి జంపయ్య, కట్కూరి కోమాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పింగిలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12వేలు ఇస్తాం

**- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**
**- ఖనిలో భారీ ఎత్తున ఆటోలతో ర్యాలీ తీసిన ఆటో డ్రైవర్లు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12వేలు ఇస్తామని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సోమవారం జరిగిన ఆటోల ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఠల్ నగర్ నుంచి ప్రారంభం అయిన ఆటో ర్యాలీ తిలక్ నగర్, రమేష్ నగర్, కల్యాణ్ నగర్, లక్ష్మీనగర్, మెయిన్ చౌరస్తా మీదుగా దుర్గానగర్‌కు చేరుకుంది. అనంతరం జరిగిన ఆటో డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళణంలో ఆయన మాట్లాడారు. మన ప్రాంతంలో ఉద్యోగాల దోపిడీ, బూడిద దోపిడీ, ఇసుక దోపిడీ చేస్తూ దోపిడీ పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడి మార్పు తీసుకు రావాలని కోరారు. తన చివరి శ్వాస వరకు రామగుండం ప్రాంత అభివృద్ధి కోసం పని చేస్తానని అన్నారు. మీ రక్షకుడిగా పని చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12వేల రూపాయలు ఇస్తామని, ఇండ్లు లేని వారికి ఇంటి స్థలంతోపాటు 6లక్షల రూపాయలు ఇస్తామని, సొంత స్థలం ఉంటే 5లక్షల రూపాయలు ఇస్తామని అన్నారు. దీంతోపాటు కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని గెలిపించండి

**- ప్రజల ఆకాంక్ష నెరవేర్చడానికి మక్కాన్‌సింగ్‌కు ఓటు వేయండి**
**- ఐఎన్‌టియుసి నాయకులు జనక్ ప్రసాద్, బాబర్ సలీం పాషా పిలుపు**
**- పాల్గొన్న పార్టీ పరిశీలకులు మోహన్ జ్యోషి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి మూడు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీని ఒక సారి గెలిపించాలని కాంగ్రెస్ ఐఎన్‌టియుసి ప్రముఖ నాయకులు ప్రజలనుకోరారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు ఓటు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మన ప్రియతమ నాయకురాలు సోనియా గాంధీకి ఆమె జన్మదినం సందర్భంగా ఆమెకు ఈ గెలుపు బహుమతిగా ఇస్తామని వారున్నారు. సోమవారం నాడు గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఐఎన్‌టియుసి నాయకులు బాబర్ సలీం పాషా, బి.జనక్ ప్రసాద్, గుమ్మడి కుమారస్వామి, పార్లమెంట్ పరిశీలకులు మోహన్ జ్యోషి మాట్లాడారు. తెలంగాణ ప్రజలు రాష్ట్రం కావాలని, యువకులు విద్యార్థులు ఆత్మహత్యలు బలిదానాలు చేసుకుంటుంటే చలించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని పార్లమెంట్ ద్వారా ఇచ్చి తెలంగాణ తల్లుల కంట నీరు తుడిచిన మహా నాయకురాలని అన్నారు.



తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడితన తరువాత కెసిఆర్ స్వార్థానికి అనుకూలంగా రాజకీయాలు చేస్తూ ప్రజల ఆకాంక్షలు మరిచిపోయారని వారు విమర్శించారు. బిజెపితో చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకొని గడిచిన పది సంవత్సరాల కాలంగా రాష్ట్రంలో అనేక అవినీతికి పాల్పడుతుందని వారు అన్నారు. బిజెపి దేశంలో ఉన్న అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ చేస్తుందని అన్నారు. సింగరేణి సంస్థను కూడా ప్రైవేటీకరణ కాకుండా కార్మికులు నిరవధికంగా సమ్మెలు చేసి తాత్కలికంగా ఆపుకున్నారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఈ సారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టియుసి నాయకులు గుమ్మడి కుమారస్వామి, కొలిపాక సుజాత తదితరులున్నారు.

# నవంబర్ 30న పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

నవంబర్ 30న పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సిహెచ్.మధుమోహన్ అన్నారు. సోమవారం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లపై ఆయన విలేకరులతో మాట్లాడారు. నవంబర్ 28 సాయంత్రం 5గంటల నుంచి 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ అని తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో ఎన్నికల ప్రచారం, మద్యం షాపుల మూసివేత ఉంటుందని తెలిపారు, సైలెన్స్ పీరియడ్‌లో ఎలాంటి సర్వేలు, ఎన్నికల సంబంధించిన వర్గాలు ప్రచురించడానికి వీలు లేదని, నవంబర్ 29, 30 తేదీల్లో పత్రికలలో జారీ చేసిన ఎన్నికల సంబంధిత ప్రకటనలకు జిల్లా కేంద్రంలో ఉన్న ఎంసిఎంసి అనుమతి తప్పని సరని తెలిపారు. నవంబర్ 29న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ద్వారా పోలింగ్ మెటీరియల్ తరలింపు జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం సజావుగా పోలింగ్ నిర్వహించేందుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సహకారం అందించాలని ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీతోనే బహుజనులకు న్యాయం జరుగుతుంది

మంథని - ప్రభాతవార్త

తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీద్వారనే బహుజనులకు బడుగు బలహీన వర్గాలవారికి అన్నివిధాలుగా న్యాయం జరుగుతుందని భారత్ రిపబ్లికన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనుమడు యశ్వంత్ అంబేద్కర్ అన్నారు. ఆదివారం రాత్రి మంథని నియోజకవర్గంలోని రామగిరిలో ఆయన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుని నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్ రిపబ్లికన్ పార్టీ జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్న నేపథ్యంలో ఆయన మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు మద్దతుగా ప్రచారానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆమట్లాడుతూ దేశవ్యాప్తంగా బడుగు బలహీనవర్గాల వారి మద్దతు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి ఉందని బహుజనులు అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మంథని నియోజకవర్గంలో ఉన్న బహుజనులతో పాటు మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారందరు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈఈ సమావేశంలో తెలంగాణ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కెవి స్వామి, రాష్ట్ర చీఫ్ ఆర్గనైజర్ మేజర్ చంద్రకాంత్, బహుజన నాయకుడు బందారపు మల్లయ్య అలియాస్ చంద్రన్న, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మంథని డివిజన్ మీడియా ఇంఛార్జ్ ఇనుముల సతీష్, నాగారం సర్పంచ్ బూడిద మల్లేష్, పర్శ శ్రీనివాస్, బండారి ప్రసాద్, చంద్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలో చందుర్తి-రామన్నపేట అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం సోమవారం కన్నుల పండుగగా జరిగింది. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి కల్యాణంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కల్యాణ వేడుకల్లో సింగల్ విండో ఛైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచ్ దుమ్ము అంజయ్య, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం - నర్సింగపూర్ యువకుడు మృతి

చందుర్తి, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లోని మెహదీపట్నంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వంగ వినయ్ (24) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వినయ్ హైదరాబాద్‌లో మార్కెటింగ్ విభాగంలో ఉద్యోగం చేస్తున్నాడు. ఎంబిఎ పూర్తయిన తర్వాత అక్కడే ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో తన సోదరుడు వంగ గణేష్‌తో కలిసి ఆలయ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో వినయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తండ్రి దేవయ్య తల్లి జ్యోతిరోధనలు మిన్నంటాయి. రోడ్డు ప్రమాదంలో మరో వ్యక్తి వంగ గణేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం గణేష్ పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో యువకుడు వినయ్ మృతి చెందడంతోపాటు మరో యువకుడు గణేష్‌కు తీవ్ర గాయాలు కావడం నర్సింగాపూర్ గ్రామంలో విషాదాన్ని నింపింది.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోసోమవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శివాలయం వీధిలోగల శ్రీమడ్ల రామలింగేశ్వర స్వామి శివాలయంలో పట్టణ ప్రజలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీక దీపాలు వెలిగించారు. మహిళలు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

**- స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలి**

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. కౌంటింగ్ ఏర్పాట్లకు సంబంధించి పెండింగ్ పనులను మిషన్ మోడ్లో పూర్తి చేయాలని అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వేర్వేరుగా ఏర్పాటు చేస్తున్న సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను, పోలింగ్ తరువాత భద్రత పరిచే ఈవిఎం స్ట్రాంగ్ రూంలను అదనపు కలెక్టర్లు ఎస్.ఖీమ్యా నాయక్, గౌతం రెడ్డి, రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్, మధుసూదన్‌లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూంలలో ఏర్పాట్లను పరిశీలించారు. పరిశీలకులకు ప్రత్యేకించిన రూంలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఆయా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ఈ నెల 30వ తేదీన ఎన్నికల పోలింగ్ కేంద్రాల తర్వాత ఈవిఎంలు బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రాలకు వచ్చినందున వాటిని నియోజక వర్గం వారిగా ప్రత్యేకించిన స్ట్రాంగ్ రూంలలో భద్రపరచాలని చెప్పారు. ఈసిఐ సూచనల మేరకు కౌంటింగ్ హాల్‌లో ఎలాంటి ఏర్పాట్లు చేయాలని ఆ విధంగా చేయాలని అన్నారు. ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కౌంటింగ్ రూం, స్ట్రాంగ్ రూంల వద్ద ఎలా ఉండాలి, సిసి కెమరాలు ఏర్పాటు, వీడియో గ్రఫీ చేయడం తదితర అంశాలపై సూచనలు చేశారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి శ్రీనివాస్, డిపిఒ రవీందర్, డిపిఆర్ఓ దశరథం, సిరిసిల్ల, వేములవాడ తహశీల్దార్లు తదితరులున్నారు.

# రాజన్న క్షేత్రం భక్త జన సందోహం

**- ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు**

**- స్వామివారిని దర్శించుకున్న 20వేల మంది భక్తులు**

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర క్షేత్రం సోమవారం భక్తులతో జన సందోహంగా మారింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపో యాయి. అశేష సంఖ్యలో హాజరైన భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయం ముందు రావి చెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. తలనీలాలు, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలు జరుపుకున్నారు. సోమవారం ఒక్క రోజే 20వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు**

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో సోమవారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. షిఫ్ట్ పద్ధతిన భక్తులకు సత్యనారాయణ వ్రతాలు చేసుకునే విధంగా వీలు కల్పించారు. రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో మహాలింగార్చన గావించారు. రాత్రి ఏడు గంటలకు ఆలయం ముందు జ్వాలాతోరణం నిర్వహించారు. జ్వాలాతోరణం చూసేందుకు భక్తులు బారులు తీరారు. రాత్రి 9గంటలకు నిషి పూజ చేశారు. అనంతరం స్వామివారికి మహాపూజ జరిపించారు.

# రాజన్నను దర్శించుకున్న హైకోర్టు జస్టిస్ సృజన

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం హైకోర్టు జస్టిస్ సృజన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అతిథి గృహం ముందు పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. రాజన్న ఆలయ ప్రధాన ద్వారం వద్దకు చేరుకోగానే ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా, ఈఓ కృష్ణ ప్రసాద్ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# వేములవాడ రూరల్ మండలంలో జోరుగా కొనసాగుతున్న చేరికలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లి, పోచెట్టిపల్లి గ్రామాల నుంచి బీరప్ప యూత్ సభ్యులు, గ్రామస్తులు, యువకులు దాదాపు 40 మందిని బిజెపి వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చెన్నమనేని వికాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత కొన్ని రోజులుగా వేములవాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో భారీగా చేరడం జరుగుతుందని, కావునా ఇదే స్ఫూర్తితో ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో అన్ని గ్రామాలలో బిజెపి అత్యధిక ఓట్లు సాధించి, వేములవాడ అసెంబ్లీలో బిజెపి జెండా ఎగురవేయాలని జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, నాయకులు పాల్గొన్నారు. ఫోటో 27 జూలపల్లి 03

# రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**-బీజేపీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్**

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని మానకొండూర్ బీజేపీ పార్టీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముంజంపల్లి, తిమ్మాపూర్ మండల కేంద్రంలో, అలుగునూర్ గ్రామాలలో బీజేపీ పార్టీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్ బీజేపీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తా ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్లు ఏటా నాలుగు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. గతంలో మానకొండూర్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశానని తెలిపారు. 9ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి బీజేపీ పార్టీని ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అధికారంలోకి రాగానే బీజేపీ పారీట ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని అన్నారు. ముందుగా గ్రామాల్లోకి వచ్చిన ఆరేపల్లి మోహన్‌కు మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగదీశ్వరచారి, నాగేశ్వర్‌రెడ్డి, బీజేపీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ఆదరించండి... అభివృద్ధి చేస్తాం

**ఆరు గ్యారంటీ పథకాలు పక్కగా అమలు చేస్తాం**

**ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్**

పెగడపల్లి - ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి... అభివృద్ధి చేస్తాం, ఆరు గ్యారంటీ పథకాలు పక్కగా అమలు చేస్తామని ఆశీర్వదించాలని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని బతికపల్లి, వెంగలాయిపేట గ్రామాలలో లక్ష్మణ్‌కుమార్ ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు లక్ష్మణ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు నుదిట తిలకం దిద్ది ఘనంగా స్వాగతం తెలిపారు. అనంతరం ఆయన గ్రామాలలో తిరుగుతూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఐదు సార్లు ఓడిపోయానని ఓటర్లు ఆదరించాలన్నారు. క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ గజ్జెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, ఎంపిటీసీ సభ్యులు కడారి సుప్రియ తిరుపతి, మార్కెట్ కమిటి మాజీ మండల అధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, నాయకులు అక్కనపెల్లి కుమార్, అమిరిశెట్టి మల్లారెడ్డి, తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, నంది మల్లారెడ్డి, తడగొండ రాజు, పూసాల తిరుపతి, చెట్ల కిషన్, కట్ల సత్తయ్య, కొండ మధుసూదన్, మహేంధర్, జీలా రాకేష్ యాదవ్, వడ్లూరి ప్రవీణ్‌కుమార్, సుంకరి రవి, మాదారపు శ్రీధర్ రావు, ఒఎల్లయ్య, చంద్రయ్య, తౌటు గంగాధర్,మధుకర్, నాంపెల్లి, సతీష్ గౌడ్, శేఖర్, శ్రీనివాస్, రాయమల్లు తదితరులు ఉన్నారు.

# గడపగడప ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

జూలపల్లి,ప్రభాతవార్త :

గడపగడప ప్రచారం,ఈ మేరకు సోమవారం రోజున జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డూరి లక్ష్మణ్‌కుమార్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాల గురించి,యువతకు జాబ్ క్యాలెండర్ గురించి వివరిస్తూ,చేయి గుర్తుకు ఓటు వేసి అడ్డూరి లక్ష్మణ్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి,పెద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,కొమ్మ రాజేశం,జంగం అశోక్,మాటూరి మహేష్,సిపెల్లి అంజయ్య,గోస్కుల ప్రసాద్,బత్తిని కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.



# యేసుక్రీస్తు జన్మతోనే మానవాళికి పాప విమోచన

మంథని - ప్రభాతవార్త



యేసుక్రీస్తు కన్య గర్భంలో జన్మించడం ద్వారనే లోకానికి రక్షణ పాప క్షమాపణ దొరికిందని మంథని నియోజకవర్గం పాస్టర అసోషియేషన్ అద్యక్షుడు వల్లూరి ప్రభాకర్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోన సీయోె ను ప్రార్థనా మందిరంలో మండల పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యం లో ముందస్తు క్రిస్మస్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు మానవులందరికి పాపాలు క్షమించటానికే ఈలోకాని మానవ అవతారంలో వచ్చాడన్నారు. మానవుల అందరి పాప పరిహారర్థాం యేసు క్రీస్తు శిలువ మరణం పొందాడన్నారు. నెల రోజుల పాటు క్రిస్మస్ వేడుకలు గ్రామ గ్రామాన జరుపుకుంటూ క్రిస్మస్ ఉత్సవాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పుట్ట మధుకు ఫాస్టర్ల అసోషియేషన్ మద్దతు ప్రకటిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కాంపల్లి దాస్,సాత్విక్, మంథని మార్క్, పెండ్లి ప్రసన్నకుమార్, కలువల సామ్యూల్, దయారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా శిక్షణ

నడిగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు మేకల నాగరాజు తెలిపారు. 18 - 35 సంవత్సరాలు వయస్సు కలిగిన వారు శిక్షణకు అర్హులన్నారు. భర్తకు లేబర్ కార్డు ఉంటే 35 సంవత్సరాల వయస్సులోపు ఉన్న భార్య కూడా శిక్షణకు రావచ్చన్నారు. ఆధార్ కార్డు, లేబర్, రేషన్ కార్డు జీరాక్స్‌లు, మూడు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో సీఎస్‌సీ సెంటర్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మూడు నెలలు ఉచితంగా శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. 30 మందికి మాత్రమే శిక్షణ ఇచ్చి యూనిఫామ్, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 15 నుండి శిక్షణ ప్రారంభం కానున్నందున ఈ లోపు ధరఖాస్తులు చేసుకోవాలని, వివరాలకు సీఎస్‌సీ సెంటర్‌లో సంప్రదించాలన్నారు.

# జోరుగా బిజెపి ప్రచారం

చండూరు,27నవంబర్,ప్రభాతవార్త:

మునుగోడు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 209 బూత్ కమిటి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ప్రచార కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పందుల సత్యం గౌడ్,చెనగాని శేఖర్, సోమ బాల రాజు, కల్లెట్ల శంకర్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కేంద్ర బలగాల కవాతు

త్రిపురారం,27నవంబర్,ప్రభాతవార్త:



నిష్పక్షపాతంగా, నిజాయతీగా, నిర్భయంగా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమీషన్ చేపట్టిన చర్యల్లో భాగంగా ప్రజల్లో మానసిక స్థైర్యం నింపేందుకు హోం శాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సోమ వారం మండల కేంద్రంతోపాటు దుగ్గేపల్లి గ్రామంలో ఐటిబిటి కేంద్ర బలగాలు స్థానిక ఎస్ఐ కైకూరి వీరశేఖర్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించాయి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ అసాంతం కేంద్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకంలో జరుగుతుందని, అందుకు సహకరించి ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఆయన వెంట ఏఎస్ఐ రామయ్య,తదితరులు ఉన్నారు.

# నేటితో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర

- సాయంత్రానికి మైకులు బంద్

- బయట వ్యక్తులు వేములవాడలో ఉండకూడదని ఈసి హుకూం

వేములవాడ, ప్రభాతవార్త.

నవంబర్ 30వ తేదీన వేములవాడ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో నేటితో ప్రచారానికి తెరపడనుంది. అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికలు ఉత్కంఠను రేపుతున్నాయి. వేములవాడలో గెలిచేదెవరు పట్టు సాధించేది ఎవరూ... జెండా ఎగురవేసి ఎవరు... అన్నది అందరిలోనూ జరుగుతున్న ప్రధానమైన చర్చ.

**పీక్స్‌కు చేరిన వేములవాడ ఎన్నికల పోరు...**

వేములవాడ ఎన్నికల పోరు నోటిఫికేషన్ వచ్చిన నుంచి ఎన్నికల పోరు ఫీక్స్‌కు చేరుకుంది. టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు పోటాపోటీగా ప్రచారాన్ని ప్రారంభించారు. రోడ్ షోలు, బహిరంగ సభలతో హోరెత్తిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలోనే ఓటర్లను ప్రలోభ పెట్టడానికి నానా రకాలుగా ప్రయత్నించారు. దసరా, దీపావళి పండుగలను ఎంతో ప్రత్యేకంగా నిర్వహించారు. ప్రతి పండుగకు ఓటర్లకు తోఫా ఇచ్చి వారిని ప్రలోభ పెట్టే ప్రయత్నం చేశారు. విందులు, వినోదాలు, మందు పార్టీలతో హోరెత్తించారు. ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు.

**మంగళవారంతో ఎన్నికల ప్రచారానికి తెర**

ఇక వేములవాడలో ఏ పార్టీకి ఆ పార్టీ తమ జెండా ఎగురవేయాలని ధృఢసంకల్పంతో చేసిన ప్రయత్నాలు ఎలాంటి ఫలితం ఇస్తాయి అనేది ఈ వారం రోజుల్లోనే తేలనుంది, నవంబర్ 30వ తేదీన గురువారం నాడు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఈ క్రమంలో ఎన్నికల ఏర్పాట్లు చేస్తున్న అధికారులు, నేటితో ఎన్నికల ప్రచారానికి తెర పడుతుందని స్పష్టం చేశారు. సాయంత్రంతో నియోజక వర్గంలో ప్రచారాన్ని ఆపివేయాలని, సోషల్‌మీడియాలో కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రచారం చేయవద్దని సూచిస్తున్నారు.

**బయట వ్యక్తులు వేములవాడలో ఉండరాదు**

ఎన్నికల అధికారులు ఎన్నికలకు సంబంధించి కీలక విషయాలను వెల్లడిస్తూ ఈ రోజు సాయంత్రం తరువాత నియోజక వర్గంలో బయట వ్యక్తులు ఎవరూ వేములవాడలో ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ రోజు సాయంత్రం తరువాత పట్టణంలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల ఆదేశాలతో సాయంత్రం 6గంటలకు మైకులు మూగబోనున్నాయి. వేములవాడ పోలింగ్ సంబంధించి మొత్తం 260 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సిబ్బంది అవసరం కంటే అదనంగా నియమించినట్లు తెలిపారు.

# బుచ్చిపంతులు కొడుకును అక్కున చేర్చుకుంటున్న మంథని ప్రజలు

- శ్రీధర్‌బాబు ఎన్నికల ప్రచారంలో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ

మంథని - ప్రబాతవార్త



అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ చివరి దశకు చేరుతుందటంతో మంథని నియోజకవర్గంలో బుచ్చిపంతులుగా పేరున్న దివంగత స్పీకర్ శ్రీపాదరావు కుమారుడు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు రోజురోజుకు ప్రజల ఆదరణ పెరుగుతుంది. మంథని నియోజకవర్గంలోని మహా దేవపూర్, కాటారం, మల్హర్, మహా ముత్తారం, పలిమెల మండలాల్లో బుచ్చిపంతులు అంటే అ ప్రాంత ప్రజలకు ఎనలేని అభిమానం దివంగత స్పీకర్ శ్రీపాదరావును బుచ్చిపంతులు అని ప్రేమగా పిలుచుకుంటారు. నేటికి ఆతరం వారు శ్రీధర్‌బాబును బుచ్చపంతులు కొడుకుగానే పిలుస్తారు. బుచ్చిపంతులు కొడుకు శ్రీధర్‌బాబుకు ఎన్నికల ప్రచారంలో రోజురోజుకు అపూర్వ ఆదరణ పెరుగుతుంది. ఒక పక్క బిఆర్ఎస్ ప్రభుత్వంపైన వ్యతిరేకత, మరోపక్క నియోజకవర్గంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో వేలాది ఎకరాలు ముంపుకు గురై ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు పడుతుండటంతో పాటు ప్రజలపైన జరుగుతున్న దాడులు మొదలైనవి అన్ని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు అనుకూల అంశాలుగా మారాయి. నియోజకవర్గంలోని కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల, మల్హార్ మండలాలకు చిన్నకాళేశ్వరం ప్రాజెక్టుద్వార సాగునీరు. తాగునటి సమస్య లేకుండా చేయటానికి శ్రీధర్‌బాబు మంత్రిగా ఉన్న సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిపివేయటంతో 5 మండలాల ప్రజలు, రైతులుఅనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనితో ఈ ప్రాంత వాసులు ప్రభుత్వం పైన విముఖత చూపుతున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ పథకాలతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు భూ నిర్వాసితులను అన్నివిధాలుగా ఆదుకుంటామని మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు హామీ ఇవ్వటంతో కాళేశ్వరం ప్రాజెక్టు భూనిర్వాసితులు కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. వీటిన్నింటితో పాటు అభ్యర్థుల గుణగణాలను బేరిజు వేసుకున్న మంథని నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబు ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్లిన జనాలు నీరాజనాలు పలుకుతున్నారు. ఎన్నికల ప్రచారంలోభాగంగా అర్ధరాత్రి వరకు శ్రీధర్‌బాబు రాక కోసం ఆయా గ్రామాల ప్రజలు ఎదురుచూస్తూ గ్రామానికి వచ్చి శ్రీధర్‌బాబుకు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు లోపలే దివంగత స్పీకర్ శ్రీపాదరావును చూసుకుంటున్న నియోజకవర్గం ప్రజలు, యువకులు,మహిళలు, శ్రీపాదరావు తరం వారంతా శ్రీదర్‌బాబును అక్కున చేర్చుకుంటున్నారు. శ్రీధర్‌బాబుకు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తున్న కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగింది.

# కార్తీక దీపాలతో కాంతులీడిన ఆలయాలు

- ఆధ్యాత్మిక శోభతో నిండిన శివాలయాలు

నేరేడుచర్లటౌన్ నవంబర్ 27 ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి సందర్భంగా నేరేడుచర్ల పట్టణం, మండలంలోని శివాలయాల్లో మహిళలు కార్తీక దీపాలు వెలిగించడంతో కాంతులతోనిండి ఆధ్మాత్మిక శోభ సంతరించుకుంది.నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం, బూరుగులతండా గ్రామపంచాయతీ పరిధిలోని సోమప్ప దేవాలయంలో ఆలయపూజారులు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ,ఇరువంటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.మహిళలు పుణ్యస్నానాలు చేసి వేకువజాముననే కార్తీక దీపాలు వెలిగించారు.ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయి అధిక సంఖ్యలో మహిళలు కార్తీక దీపాలు ఆలయ ప్రాంగణం అంతా వెలిగించడంతో ఆలయా లు వెలుగొందాయి.శివుడికి ఇష్టమైన సోమవారం కార్తీక పౌర్ణమి రావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.కార్తీక దీపాలు వెలిగించిన అనంతరం దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.మండలం నుండే కాకుండా పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు,రాచకొండ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.సోమప్ప దేవాలయంలో భక్తులకు వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.



# మండల ప్రజలు బిఆర్ఎస్ వైపే

- ముచ్చటగా మూడోసారి దాసరి గెలుపు ఖాయం - సంక్షేమ పథకాలు బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : పెద్దపల్లి నియోజకవర్గంలో ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతుందని భావించిన విశ్లేషకులకు ఓటర్లు షాక్ ఇచ్చారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు,రైతు బీమా,కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్,దళిత బంధు,బీసీ బంధు,కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత టిఆర్ఎస్ ఉంది కనుక,బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల 3వేల రూపాయలు అందిస్తూ,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,ఆసరా పింఛన్లను ఐదువేలకు,వికలాంగుల పింఛను రూ.6 వేలకు,రైతుబంధును 16వేలకు,ఆరోగ్యశ్రీ గర్ష్టి పరిమితిని 15 లక్షల రూపాయలు,తెల్లరేషన్ కార్డు గల తేది దగ్గర పడుతున్న కొద్ది బిఆర్ఎస్ పార్టీ వైపు ప్రజలు దృష్టిసారిస్తున్నారని స్పష్టంగా తెలుస్తుంది. పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి





దాసరి మనోహర్‌రెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అతివేగంగా పర్యటన చేస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సృష్టించిన ఆయన మరోసారి విజయ ఢంకా మోగించి మరో మారు చరిత్రను లికించేందుకు సిద్ధమయ్యారు. ఏదేమైనా ఈ సారి కూడా విజయం గులాబి పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డినే వరించేలా ఉందని ప్రచారం బలంగా ఉంది. ప్రస్తుతం మూడో పార్టీల మధ్య పోటీ వాతావరణం కొనసాగుతున్నది. ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ కొంత వెనుక పడ్డట్టు కనిపించింది. అయితే దాసరి తన రాజకీయ చతుతరను ప్రదర్శించి అనూహ్యంగా పుంజు కోవడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. దీనితో మండల ప్రజలు దాసరికి బ్రహ్మరథం పడుతున్నారు.క్రింది స్థాయి కార్యకర్తలకు సైతం దిశా నిర్దేశనం చేయడంతో గ్రామాలలో కార్యకర్తలు ప్రతి ఓటర్ను వ్యక్తిగతంగా కలుస్తూ దాసరిని గెలిపించాలని కోరుతున్నారు.

## మానకొండూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఇసుక లారీ,ఆటో ఢీకొని తండ్రి,కొడుకు ఇద్దరు మృతి
- రంగపేటలో ప్రధాన రహదారిపై కుటుంబ సభ్యులు, గ్రామస్థుల ధర్నా





**మానకొండూర్, ప్రభాతవార్త :** ఇసుక లారీ డ్రైవర్ల అతివేగం నిర్లక్ష్యానికి ఒకే కుటుంబానికి చెందిన తండ్రి,కొడుకు మృతిచెందిన సంఘటన మానకొండూర్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రంగపేట గ్రామ ఎక్స్ రోడ్ వద్ద ఇసుక లారీ, ఆటో ఢీకొన్న సంఘటనలో ధరిపల్లి మొగిలి(45), శివసాయి(12)అనే ఇద్దరు తండ్రి కొడుకు మృతిచెందారు. వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన ధరపల్లి మొగిలి ఆటో డ్రైవర్‌గా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుటుంన్నాడు. మృతిచెందిన మొగిలికి పదిరోజుల క్రితం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో కూతూరు జన్మించింది. సోమవారం రోజు మొగిలి తన కుమారుడైన శివసాయి ఇద్దరుకలిస ఆటోలో కరీంనగర్‌లోని ఆసుపత్రిలో ఉన్న తన భార్యను పాపను చూసి తిరిగి స్వగ్రామామైన మామిడిపల్లికి తండ్రికొడుకు ఇద్దరు ఆటోలో వెళ్తుండగా మానకొండూర్ జమ్మికుంట ప్రధాన రహదారి అయిన రంగపేట గ్రామ ఎక్స్ రోడ్‌వద్ద వీణవంక నుండి కరీంనగర్‌కు వెళ్తున్న ఇసుక లారీ ఆటోను ఢీకొనడంతో ఇద్దరు కిందపడ్డారు. లారీ వెనకాల వస్తున్న మరో లారీ ఇద్దరిపైకి దూసుకెళ్లింది. దీంతో తండ్రి,కొకుడు ఇద్దరు లారీ కిందపడి అక్కడికక్కడే మృతిచెందారు. ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కొడుకు మృతిచెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, ఆసుపత్రిలో ఉన్న మృతుని భార్య జ్యోతి రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. వీణవంక మండల కేంద్రంలో నుండి వందలాది మంది ఇసుక లారీలు మానకొండూర్ వైపుగా హైదరాబాదుకు వెళ్తున్నాయి. ఇసుక లారీలు అతివేగంతో ఇప్పటికే మండల కేంద్రంలో పలు ప్రమాదాలు జరిగినప్పటికీ సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ప్రధాన రహదారిపై బఠాయించి సుమారు గంటపాటు ధర్నా చేశారు. ఇసుక లారీ డ్రైవర్లు అతివేగం నిర్లక్ష్యం వల్లె తండ్రికొడుకు ఇద్దరు మృతిచెందారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతికి కారణమైన లారీ డ్రైవర్ల పై కేసు నమోదుచేసి అక్రమ ఇసుక రవాణాను అధికారులు అడ్డుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. మృతిడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

### తల్లి రోదనతో కంటతడి పెట్టిన పలువురు...

పదిరోజుల క్రితం మొగిలికి అబ్బాయి పుట్టిన అనంతరం సుమారు 12ఏళ్ల తర్వాత కూతురు పట్టడంతో కుటుంబ సభ్యుల ఆనందంతో ఉన్నారు. శివసాయికి చెల్లి వచ్చిందన్నా సంతోషంతో నాన్న మొగిలితో కలిసి కరీంనగర్‌లోని ఆసుపత్రికి వెళ్లి చెల్లెను చూసి ఎత్తుకొని ముద్దాడి ఆనందంగా ఉందని తన తల్లిదండ్రులకు చెప్పుకున్నాడు. చెల్లి వచ్చిందని సంబరపడుతూ ఇంటికి తన తండ్రితో కటిసి ఆటోలో వెళ్తుండగా మనకొండూర్ మండల కేంద్రంలోని రంగపేట వద్ద ఇసుకలారీ ఢీకొని ఇద్దరు ప్రాణాలను బలితీసుకుందని తల్లి జ్యోతి దు:ఖంతో రోదించారు.

## మొన్న బీజేపీ అధ్యక్షుడు, నిన్న టీడీపీ అధ్యక్షుడి రాజీనామా

- మండల అధ్యక్ష పదవులకు రాజీనామాలు, బీఆర్ఎస్‌లో చేరిక
- కొనసాగుతున్న వలసలు, ఒడితెల గెలుపునకే చేరికల కారణమా



చిగురుమామిడి, ప్రభాతవార్త : చిగురుమామాడి మండల రాజకీయం రోజుకో రకంగా విస్మయానికి గురిచేస్తుంది. మొన్న బీజేపీ మండల అధ్యక్షుడి రాజీనామా, నిన్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడి రాజీనామాలు, అటు వెంబడే బీఆర్ఎస్ పార్టీలో చేరికలతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుంది. ఇందులో భాగంగా చిగురుమామిడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గందె సంతోష్ తన పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, మండల అధ్యక్ష పదవికి సోమవారం రోజున రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు. సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలు, పదేళ్ళ పరిపాలన దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పార్టీకి ఆకర్షితుడయ్యానని, అందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నానని అన్నారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం నావంతు కృషి చేస్తూ, సహకారాన్ని అందిస్తూ కొనసాగుతానని సంతోష్ తెలిపారు. పార్టీలో చేరిన సంతోష్‌ను ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్‌తో బాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభినందించారు. ఇటీవల చిగురుమామిడి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మినారాయణ కూడా పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో బాటు మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. రోజు రోజుకు బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ధర్మపురి వార్త

## భాస్కర్‌రావు సేవలు ఆదర్శనీయం

సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా గణాంక అధికారిగా విశిష్ట సేవలు ప్రజలకు అందించిన పూసాల భాస్కర్‌రావు (మేడిపల్లి) సేవలు ఆదర్శనీయమని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అద్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.సోమవారం భాస్కర్‌రావు స్వగృహంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన 73వ జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నవంబర్ 30న ఓటు వేసి ప్రజాస్వామ్య పరిరక్షణను తోడ్పాటు నివ్వాలని కోరారు.తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు అందరి జన్మదిన,వివాహ దినోత్సవంల వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,ఎండి యాకూబ్, కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు, నాయకులు సయ్యద్ యూసుఫ్,ఎండి ఈక్బాల్, నారాయణ, దేవేందర్‌రావు, కొండాపూర్, యాకూబ్, బుక నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌కుమార్‌కు ప్రచార ఖర్చుల కోసం రూ.1 లక్ష విరాళం



**ధర్మపురి,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ప్రచార ఖర్చుల కోసం ఓ కాంగ్రెస్ నాయకుడు రూ.1 లక్ష విరాళం అందించారు.ధర్మపురి మండల నక్కలపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు.నేతకాని సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంజాయిల చంద్రకాంత్,కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచార ఖర్చుల కోసం రూ.1 లక్ష చెక్కును లక్ష్మణ్‌కుమార్‌కు అందించారు.

## వెల్దుర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి రాజేశంగౌడ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వెల్దుర్తి గ్రామం నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న మాజీ మంత్రి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ జి.రాజేశంగౌడ్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి డా.సంజయ్‌కుమార్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు.వెంట వార్డు కౌన్సిలర్ పట్టణ, వార్డుల ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





# నేడు మంథనిలో విజయశాంతి బహిరంగ సభ

- విజయశాంతి విజయభేరి సభను విజయవంతం చేయండి
- కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరిరోజైన మంగళవారం మంథని నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఛీఫ్ ప్లానింగ్ కోఆర్డినేటర్ కమిటీ మాజీ ఎంపి విజయశాంతి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. మంథని బస్‌డిపో సమీపంలో నిర్వహించే బహిరంగ సభకు ఉదయం 11గంటలకు ఆమె పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈబహిరంగ సభకు విజయశాంతితో పాటు మరికొంత మంది ప్రముఖులు పాల్గొననున్నారని దీనిని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**సభాస్థలం పరిశీలన....** మంథని పట్టణ శివారులో మంగళవారం విజయశాంతి పాల్గొనే బహిరంగ సభకు సంబంధించిన స్థలాన్ని హెలిప్యాడ్‌ను సోమవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సభాస్థలి వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించటంతోతో పాటు హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా సభకు తరలివచ్చే వ వాహనాల పార్కింగ్‌తో పాటు ఇతర వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.

**విజయశాంతి మంథనికి వస్తే కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం....** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోభాగంగా ఎన్నికల ప్రచారం చివరిరోజున మాజీ ఎంపి ప్రముఖ సినీ నటి విజయశాంతి మంథనికి ఎన్నికల ప్రచారానికి వస్తుందంటే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు విజయం ఖాయం అయినట్లేనని మంథని కాంగ్రెస్ నాయకులు, ప్రజలు భావిస్తున్నారు. గత అసెంబ్లీ ఎని ్నకల్లో



ప్రచారానికి చివరిరోజున విజయశాంతి మంథని వచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటంతో శ్రీధర్‌బాబు ఘనవిజయం సాధించాడని ఇదే సెంటిమెంట్ తిరిగి పునరావృతం అవుతుందని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నారు.

# ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదవారు బాగుపడుతారు

మల్హర్ మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పరుస్తా

- భూ నిర్వాసితులకు అండగా ఉంటా - కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త : రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తనే పేదవారు అని ్న విధాలుగా బాగుపడుతారని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మల్హర్ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తానని ఇక్కడ సింగరేణి సంస్థ ఎఎమ్మార్ కు భూములు ఇచ్చిన భూ నిరా ్వసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని నియోజకవర్గంలోని మల్హర్ మండలంలోని కొండంపేట, ఇప్పలపల్లి, పెద్దతూండ్ల, శాత్రాజ్‌పల్లి, చిన్నతూండ్ల, తాడిచెర్ల గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు గ్రామాల్లో ప్రజలు, మహిళలు మంగళహారతులతో నీరాజనాలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్హర్ మండలంలో ఉన్న ఎఎమ్మార్ సంస్థలో స్థానికులకు ఉపాధికల్పించే విధంగా చూస్తానని ఇక్కడ ఉన్న భూనిర్వాసితుల సమస్యల పరిష్కారం చేపడుతామన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇస్తామన్నా డబుల్‌బెడ్‌రూంలు మల్హర్ మండలంలో ఎవరికి రాలేదని అదేవిధంగా దళితబంధు కేవలం బిఆర్‌ఎస్ కార్యకర్తలకే ఇచ్చుకున్నారని ఆయన అన్నారు. ఇసుక మాఫియాలో సంపాదించిన డబ్బులతో నేడు ఎన్నికల్లో ఓట్లు కొనుగోలు చేయటానికి అధికారపార్టీ నాయకులుప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. బిఆర్‌ఎస్ నాయకుల అవినీతి, అక్రమాలను మంథని నియోజకవర్గంలో ప్రశ ్నించిన వారిపైన భౌతికదాడులు చేస్తూ నడిరోడ్డుపైన కిరాతకంగా హతమారుస్తున్నారని ఆయన అనా ్నరు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో కొత్తగా ఎవరికి రేషన్‌కార్డు ఇవ్వలేదని రేషన్ దుకాణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే 9రకాల నిత్యవసర సరుకులు బంద్ చేశారన్నారు. రేషన్‌దుకాణాలు కేవలం బియ్యం దుకాణాలుగా మారాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ



ఏర్పడిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని అదేవిధంగా ఆరుగ్యారెంటీ పథకాలతో ప్రజలకు అండగా ఉంటుందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతుందని కెసిఆర్ మాయ మాటలను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. బిఆర్‌ఎస్ పాలనలో నిత్యవసర దరలు ఆకాశాన్ని అంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో రూ. 185కే అమ్మ హస్తం పేరుతో నిత్యవసర సరుకులు అందించామన్నారు. అదేవిధంగా మహిళలకు రూ.500 గ్యాస్ సిలెండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. మహిళక్ష్మీ పథకం ద్వార ప్రతి మహిళకు నెలకు రూ. 2,500, రైతు భరోసాకింద రూ.2లక్షలు రుణమాఫీ, ఎకరానికి రూ. 15వేలు, కౌలు రైతుకు రూ.12వేలు వరిపంటకు రూ.500 బోనస్ అందించటం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు భృతి వారికి జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, కల్వకుంట్ల రమ్యారావు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్‌తో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయి

- అశీర్వదిస్తే ఐదేళ్లు సేవకునిగా పనిచేస్తా - బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలో మళ్లీ బిఆర్‌ఎస్‌పార్టీ అధికారంలోకి వస్తనే ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరుగుతాని తనను ఎన్నికల్లో అశీర్వదిస్తే ఐదేళ్ల సేవకునిగా పనిచేస్తానని బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. సోమవారం మంథని మండలంలోని గుంజపడుగు, ఆరెంద గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ గుంజపడుగును మండలంగా ఏర్పాటు చేస్తానని అదేవిదంగా అరెంద మానేరు వాగుపైన వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. సామాన్య కుటుంబంలో పుట్టిన తాను రాజకీయంగా పైకి వస్తే ప్రజలనుండి నన్ను దూరం చేయటానికి చూస్తున్నారని ఆయన అన్నారు. తనపైన వచి ్చన ఆరోపణలు ఒక్కటికూడ నిరూపణ కాలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినను ప్రజలకు అందుబాటులోఉండి సేవలు అందించానన్నారు. గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని తాను పదవులు ఇస్తే దానిద్వార కోట్లు సంపాదించుకుని ఎని ్నకల సమయంలో పార్టీలు మారుతున్నారని ఆయన అన్నారు. ఎంపిపి పదవికాపాడుకోవటానికి తాను ఎంపిటిసిలతో మాట్లాడి ఒప్పిస్తే నేడు తనపైన మాట్లాడుతున్నారన్నారు. సమయంలో పార్టీలు మారుతున్నారని ఆయన అన్నారు. ఒక సారి కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి 5సంవత్సరాలు అభివృద్ధికి దూరమైనామన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో మహాముత్తారం మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నా గతంలోని ప్రభుత్వాలు మారుమూల గ్రామాల అభివృద్ధిని మరిచిపోయిందన్నారు. తాను నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏం చేయని వ్యక్తి మళ్లీ ఓట్ల సమయంలో అబద్దాలతో ముందుకు వస్తున్నాడని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న నాలుగు సంవత్సరాలు చేసిన అభివృద్ధి సేవా కార్యక్రమాలు మీముందు ఉన్నాయని వాటిని చూసి ఓట్లు వేయాల



న్నారు. నియోజకవర్గంలో బిసిలను ఎస్సీలను కా ం గ్రెస్ నాయకులు రాజకీయంగా ఎదగనీయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి అడ్డుఉన్న వారిపైన కుట్రలకు తెరలేపుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలన వస్తే అభివృద్ధి వెనక్కిపోతుందని ప్రజలు మళ్లీ కరెంటు కష్టాలను చూడాల్సి వస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన వెయ్యి కోట్ల నిధులతో మంథని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలోకి తీసుకెలుతామన్నారు. తాను ఇచ్చిన మాటలకు కట్టుబడి పనిచేస్తానని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, సర్పంచ్ కుంట రాజుతో పాటు బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## ఎక్లాస్‌పూర్ గ్రామంలో కేంద్ర పోలీసు బలగాలతో కవాతు



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో కేంద్ర పోలీసు బలగాలతో సిఐ సతీష్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ మాట్లాడుతూ ఫ్రీ ఇన్సిడెంట్ ఆఫ్ ఎలక్షన్‌గా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించటం జరిగిందని ప్రజలు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా శాంతిభద్రతలను కాపాడుతూ శాంతియుత వాతావరంలో ఎన్నికలను సజావుగా జరుపుకోవాలన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కిరణ్, రవిప్రసాద్, మధుసూదన్‌రావుతో పాటు మరో ముగ్గురు ఎస్సైలు 50మంది కేంద్ర బలగాల పోలీసులు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధికి బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసింది ఏమిలేదు

- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం
- సామాజిక వేత్త రచయిత అరుణ గోగుల

**మంథని - ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో దళితుల అభివృద్ధికి చేసింది ఏమిలేదని దళితబందుపేరుతో ఓటుబ్యాంకును కాపాడుకోవాలని చూస్తున్నాదని రాష్ట్రంలో దళితబందు కేవలం బిఆర్‌ఎస్ కార్యకర్తలకే ఇచ్చుకున్నారని కెసిఆర్ పాలనలో అన్నివిదాలుగా అభివృద్ధికి శూన్యమని తెలుగు రాష్ట్రాల సామాజిక వేత్త రచయిత ఇంగ్లీష్ లెక్చరర్ అరుణ గోగుల అన్నారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దం కాలం కావస్తున్నను ఏలాంటి అభివృద్ధి జరుగలేదని సాక్షాత్తు ముఖ్యమంత్రి మనుమడే ప్రభుత్వ పాఠశాలల దుస్థితిని చూసి కంటతడి పెట్టుకున్న సంగతి తెలంగాణ ప్రజలు మరిచి పోలేదన్నారు. పది సంవత్సరాలు గడుస్తున్నను ప్రభుత్వ పాఠశాలల దుస్థితి మారలేదన్నారు. దీనికి ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనే కారణమన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టినా రాష్ట్రంలో దళితుల బతుకులు మారలేదని దళిత బంధు పథకం ద్వార దళితులను ఓటు బ్యాంకు గా మార్చుకోవటానికి చూస్తున్నాడని రాష్ట్రంలో కేవలం బిఆర్‌ఎస్ నాయకులకే దళితబంధు పథకం వచ్చిందన్నారు. రాష్ట ్రంలో నోటిఫికేషన్లు లేకుండా నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వ ం చెలగాటమాడుతుందన్నారు. సోషల్‌మీడియాలో ఉద్యోగాలురావటం లేదని వీడియో పెట్టిన బర్రెలక్కపైన ప్రభుత్వం కేసుపెట్టిందన్నారు. దీనితో యువతను భయభ్రాంతులకు గురిచేసేవిధంగా ప్రభుత్వం చర్యలు ఉన్నాయన్నారు. అగ్రవర్ణాల పాలనలో దళితులు, బిసిలకు ఇతర అణగారిన వార్గలవారికి కెసిఆర్ ప్రభుత్వం మొండి చెయ్యి చూపించిందన్నారు. మంథని నియోజకవర్గంలో జరిగిన న్యాయవాద దంపతుల హత్యలో అసలైన దోషులను ప్రభుత్వం శిక్షంచలేదన్నారు. మంథని నియోజకవర ్గంలో 98 ఇసుక క్వారీలు ఉన్నాయని వాటి ద్వార డబ్బు సంపాదిస్తున్న ప్రభుత్వం నియోజకవర్గం అభివృద్ధికి ఖర్చుచేసింది ఏమిలేదన్నారు.



# కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటే

- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బిజెపి పార్టీ అహర్నిషలు కష్టపడుతుంది
- వరి ధాన్యానికి క్వింటాల్‌కు 3100 రూపాయల మద్దతు ధర
- బిజెపి అభ్యర్థి దుగ్యాల ప్రదీప్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా





**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బిజెపి ప్రజా సంకల్ప సభ యాత్రలో భాగంగా సోమవారం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హోం శాఖ మంత్రి స్థానిక జెండా చౌరస్తా కూడలి వద్ద రోడ్ షో స్ట్రీట్ కార్నర్‌లో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, లక్షలాది మంది యువత నిరుద్యోగ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, కాంగ్రెస్, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని, ఆ పార్టీలను నమ్మి ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లేనని అమిత్ షా అన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల సిఎం కెసిఆర్ కుటుంబ పాలనలో నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ యువత, ప్రజలు విసిగిపోతున్నారని అన్నారు. భారత ప్రధాని మోడీ పాలనలో అవినీతి రహిత, పారదర్శక జవాబుదారితనంతో కూడిన పాలన ప్రగతి పథంలో భారత దేశం పరిగెడుతుందని పేర్కొన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పదేళ్ల పాలనలో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి మూడవ స్థానం దిశగా ప్రయాణిస్తుందని అన్నారు. తెలటంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అదేవిధంగా ఉద్యోగుల ప్రయోజనాలతోపాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతామని అమిత్ షా పేర్కొన్నారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం పూర్తయిందని, జనవరి 22 రోజున శుభ ముహూర్తం ఏర్పాటుచేసుకొని అయోధ్య రామాలయాన్ని ప్రారంభం చేసుకోబోతున్నామని అన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలు అయోధ్యలోని శ్రీరాములు వారి దర్శనం ఉచితంగా ఉంటుందని అన్నారు. తెలంగాణలో బిజెపి పార్టీ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అదేవిధంగా పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రదీప్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి, సిలారపు పర్వతాలు, జంగా చక్రధర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, తంగడ రాజేశ్వర్ రావు తదితరులున్నారు.

## రైతు బంధును బంద్ చేయించింది కాంగ్రెసోళ్లు

- మంత్రి కల్వకుంట్ల తారక రామారావు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త** రైతు బంధును బంద్ చేయించింది కాంగ్రెసోళ్లని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్థానిక పూసాల రోడ్డు చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్నింగ్ సమావేశంలో మాట్లాడుతూ రైతుల బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు పడకుండా కాంగ్రెస్‌కు చెందిన నాయకులు ఎన్నికల కమీషన్ అధికారికి ఫిర్యాదు చేయడంతో డబ్బులు పడటం ఆదాయాన్ని రైతులను ఇబ్బందులు పెట్టే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయవద్దని, గతంలో ఎన్నో సార్లు అధికారంలో ఉన్నప్పటికీ ఏం అభివృద్ధి చేశారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోనే రైతులకు రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్, పెన్షన్లు అనేక పథకాలు ప్రజలకు అందాయని, అవన్నీ ప్రజలు గుర్తుంచుకొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. డిసెంబర్ 3న మళ్లీ మూడోసారి మళ్లీ కెసిఆర్ సిఎం అవటం ఖాయమని, సిఎం అయ్యాక తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం అందిస్తామని, భూమిలేని వారికి ఇంటి స్థలాలు ఇస్తామని, ప్రతీ ఒక్కరికి ఐదు లక్షల బీమా కల్పిస్తామని అన్నారు. అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి ఆదుకుంటామని అన్నారు. పెద్దపల్లి జిల్లా కావటానికి మనోహర్ రెడ్డి కృషి ఎంతో ఉందని, నిరంతరం నియోజక వర్గ అభివృద్ధికి పాటు పడే వ్యక్తి దాసరి మనోహర్ రెడ్డి అని, మనోహర్ రెడ్డి మళ్లీ గెలిపించాలని కెటిఆర్ ప్రజలను కోరారు. కెటిఆర్ సమావేశానికి మహిళలు, యువకులు పెద్ద ఎత్తు రాజీవ్ రహదారి గుండా డప్పు చప్పుల్లతో నృత్యాలు చేస్తూ వచ్చారు. ఈ కార్యక్రమంలో కెటిఆర్ వెంట ఎంపీ వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

- స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 27, ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి సంబదిత అధికారులకు సూచించారు. కౌంటింగ్ ఏర్పాట్లకు సంబందించిన పెండింగ్ పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేయలన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ తంగళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వేరువేరుగా ఏర్పాటు చేస్తున్న సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను, పోలింగ్ తరువాత భద్రపరిచే ఈవిఎం స్ట్రాంగ్ రూంలను అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్, గౌతం రెడ్డి, రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్, మదుసూదన్‌లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపునకు సంబందించి ఎన్నికల కమిషన్ నిబందనల మేరకు ఆయా ఏర్పాట్లు చేయలన్నారు. అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండలన్నారు. ఈ నెల 30వ తేదిన ఎన్నికల పోలింగ్ కేంద్రాల తరువాత ఈవిఎంలు బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రాలకు వచ్చినందున వాటిని నియోజకవర్గం వారిగా ప్రత్యేకించిన స్ట్రాంగ్ రూంలలో భద్రపర్చాలని చెప్పారు. స్ట్రాంగ్ రూంలను సిసి కెమెరాల నిఘాలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టలన్నారు. ఈసీఐ సూచనల మేరకు కౌంటింగ్ హాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేయాలో ఆ విదంగా చేయలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో అవుట్ ప్రకారం ఏర్పాట్లు కమ్యూనికేషన్ ప్లన్ ఉండాలని, స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయలన్నారు. ఒకవేళ ఇంటర్నెట్ పని చేయకపోతే సమాచారం అందివ్వడంలో ఆలస్యం కాకుండ ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేసుకోవలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించడానికి గల నిబందనలు, కౌంటింగ్ ఏజెంట్ల నియామక నిబందనలను. అబ్జర్వర్‌లకు సంబందించి చేసుకోవాల్సిన ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఎలా చేయాలి ఆర్ఓల బాద్యతలు, మీడియా సెంటర్ ఏర్పాట్లు, సిసి కెమెరాల ఏర్పాట్లు, ఈవిఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూంల ఏర్పాట్లు, భద్రత చర్యలు, వీడియో గ్రపీ, ఫైర్ సేఫ్టీ చర్యలు, సిబ్బందికి బోజనం తదితర విషయాలపై కలెక్టర్ అధికారులకు మార్గదర్శనం చేశారు. కౌంటింగ్ హాల్‌కు ఎంట్రీ, ఎగ్జిట్ ఉండాలని, రెండు వైపులా గార్డులను ఏర్పాటు చేయలన్నారు. ఆయా నియోజకవర్గాలకు సంబందించి వాహన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండ చర్యలు తీసుకోవాలన్నారు. మీడియా కవరేజీ చేయాల్సి విదానం, మీడియా సెంటర్‌లో చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. స్ట్రాంగ్ రూంల వద్ద పెండింగ్ పనులను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ సూర్యప్రకాష్, సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ అదికారి శ్రీనివాస్, డిపిఓ రవీందర్, డిపిఆర్ఓ దశరథం, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

## క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**తంగళ్లపల్లి, ప్రభాతవార్త** శాసన సభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు అయిన తంగళ్లపల్లి, మండేపల్లి, ఇందిరమ్మ కాలనీలను డీఎస్పీ, ఎస్ఐలతో కలిసి భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా క్రిటికల్ ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహనాల తనిఖీలు నిర్వహించి ఓటర్లకు భద్రత భావాన్ని కలిగించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలకు పోకుండా, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలోభాలకు గురి చేసిన, భయభ్రాంతులకు గురి చేసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ ఉదయ్ రెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



## నేడు సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ప్రచారం బంద్ చేయాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 27, ప్రభాతవార్త:** కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈ నెల 28 సాయంత్రం 5 గంటలకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ముగించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. పోలింగ్ ముగింపు 48 గంటల ముందే రాష్ట్రమంతటా 144వ సెక్షన్ అమల్లోకి వస్తుందని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటి ప్రచారం లాంటివి చేయవద్దని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబందనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందునుంచి నవంబర్ 28 సాయంత్రం ఐదు గంటల నుంచి సైలెన్స్ పిరియడ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం వరకు సైలెంట్ పీరియడ్లో టివీ, సోషల్ మీడియాలో ప్రకటనలకు, ప్రచారానికి అనుమతి లేదన్నారు. దినపత్రికల్లో వేసే ప్రకటనలకు ఎంసీఎంసీ ముందస్తు అనుమతి ఉండలన్నారు. ఎవరైనా వ్యక్తులు లేదా పార్టీలు ఎగిట్ పోల్ నిర్వహించడం, పలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాద్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లడం నిషేదించినందున అట్టి ఉత్తర్వులను ఉల్లంఘించిన ఎలక్ట్రోరోల్ చట్టం ప్రకారం రెండెళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండు ఉంటాయని కలెక్టర్ పెర్కోన్నారు. ప్రజా ప్రాతినిద్య చట్టం 1951 సెక్షన్ 126 1(బి)ప్రకారం సాదారణ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయం నవంబర్ 30 సాయంత్రం ఐదు గంటలకు ముందు 48 గంటలు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికల సమాచారం ఒపీనియన్ పోల్ లేదా ఇతర సర్వేల పలితాలను ప్రదర్శించడంపై ఎన్నికల సఘం నిషేదం విదించినట్లు జరపరాదని కార్యకలాపాలు మూసివేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పెర్కోన్నారు. వేరే నియోజకవర్గం నుంచి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఉండకూడదని లాడ్జిలు, గెస్ట్‌హౌజ్‌లు, హోటల్లో బస చేస్తున్న వారు ఇతర ప్రాంతాల వారు 28న సాయంత్రం ఐదు గంటల్లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలన్నారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ప్రింట్ మీడియాలో ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతి తప్పని సరి అన్నారు. ఈ నెల 29,30 తేదిలలో అనగా పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ప్రింట్ మీడియాలో వేసే ప్రకటనలకు ఎంసీఎంసీ ముందస్తు అనుమతి తప్పని సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.

